

ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | శనివారం 17-10-2026 | సంపుటి - 31 | సంచిక - 145 | రూ : 4 | పేజీలు: 8

విమాన టికెట్ల ధరలకు కళ్లెం.

కేంద్రం ముందడుగు



- భారతీయ వాయుయాన్ అధినియమ్ కింద నిబంధనలకు ఆమోదం
- రెండు వారాల్లో రూల్స్ ప్రచురిస్తామని సుప్రీంకోర్టుకు తెలిపిన కేంద్రం
- విమాన ఛార్జీల నియంత్రణ కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణ
- పండుగల వేళ ఛార్జీల పెంపుపై గతంలో సుప్రీంకోర్టు ఆందోళన
- నవంబర్ 16కు తదుపరి విచారణ వాయిదా వేసిన ధర్మాసనం

దేశంలో విమాన ఛార్జీల నియంత్రణ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. భారత విమానయాన రంగాన్ని క్రమబద్ధీకరించేందుకు తీసుకువచ్చిన

తరువాయి 2లో



పిల్లల సోషల్ మీడియా భద్రత

కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

- సోషల్ మీడియా ముప్పు నుంచి పిల్లల రక్షణపై కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు
- పటిష్ఠమైన నియంత్రణ, వయసు నిర్ధారణ ఉండాలని కోరిన పిటిషనర్లు
- ప్రస్తుత చట్టాలు సరిపోవని, పిల్లలపై తీవ్ర ప్రభావం పడుతోందని పిటిషన్‌లో వెల్లడి
- ఆన్‌లైన్ వేధింపులు, మానసిక ఆరోగ్యంపై పిటిషనర్ల ఆందోళన

2లో

డీఎంకే, ఏఐఏడీఎంకేలకు ఒకే సంస్థ నుంచి

రూ.260 కోట్ల విరాళాలు!

- డీఎంకే, ఏఐఏడీఎంకేలకు ఒకే సంస్థ భారీ విరాళాలు
- కోల్‌కతాకు చెందిన టైగర్ అసోసియేట్స్ నుంచి రూ.260 కోట్లు
- ఏఐఏడీఎంకేకు రూ.135 కోట్లు, డీఎంకేకు రూ.125 కోట్లు
- లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్‌తో సంస్థకు సంబంధాలు

తమిళనాడు రాజకీయాల్లో బద్ధ విరోధులైన డీఎంకే, ఏఐఏడీ

తరువాయి 2లో

పారిశ్రామికాభివృద్ధిలో

పరస్పర సహకారం



- కర్ణాటక పారిశ్రామికవేత్తల సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు
- ఇన్వెస్ట్ గ్లోబల్ సమిట్‌కు హాజరు కావాలని ఆహ్వానం

హైదరాబాద్: పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు. డిసెంబరు 7 నుంచి 9 వరకు హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ 2026'కు హాజరు కావాలని కర్ణాటక పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సహకారంతో బెంగళూరులో శుక్రవారం నిర్వహించిన కర్ణాటక పారిశ్రామికవేత్తల సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ''విజ్ఞానం, ఆవిష్కరణలు, పారిశ్రామిక రంగాల్లో

తరువాయి 2లో



కార్లు ఇక్కడే తయారు చేయండి

- అన్ని విధాలుగా సహకరిస్తాం
- హ్యుందాయ్ యాజమాన్యానికి సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానం
- జహీరాబాద్‌లో రూ.8,528 కోట్లతో గ్లోబల్ ఆర్ అండ్ డీ కేంద్రం..త్వరలో భూమిపూజ
- 4,276 మందికి ఉద్యోగావకాశాలు

2లో

- పెండింగ్ అనుమతులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సీఎం ఆదేశం

విజయవాడలో

ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం ప్రారంభం

- బ్లడ్ బ్యాంక్‌తో పాటు తలసేమియా కేర్ సెంటర్‌ను అందుబాటులోకి తెచ్చిన ట్రస్ట్
- విజయవాడ పరిసర ప్రాంతాల్లోని పేదలకు వైద్య సేవలు అందించడమే లక్ష్యం
- ఇప్పటికే పలు నగరాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ రక్తనిధి కేంద్రాల నిర్వహణ



ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తన సేవా కార్యక్రమాలను మరింత విస్తరించింది. విజయవాడలోని స్టెల్లా కళాశాల సమీపంలో నూతనంగా నిర్మించిన ట్రస్ట్ భవనాన్ని, రక్తనిధి కేంద్రాన్ని ఆ సంస్థ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గతేడాది శంకుస్థాపన జరుపుకున్న ఈ భవన నిర్మాణాన్ని ట్రస్ట్ విజయవంతంగా పూర్తి చేసింది. విజయవాడ పరిసర ప్రాంతాల్లోని పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా బ్లడ్ బ్యాంక్‌తో పాటు, తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ఉచితంగా రక్తాన్ని అందించేందుకు ప్రత్యేకంగా తలసేమియా కేర్ సెంటర్‌ను కూడా అందుబాటులో

తరువాయి 2లో

ఆర్థికాభివృద్ధికి కీలక ముందడుగు

- వీలైనంత త్వరగా ఒప్పందాన్ని ముగిస్తామన్న కేంద్రమంత్రి నిర్మల
- ఒప్పందం మొదటి దశ పూర్తయిందని, లీగల్ డ్రాఫ్ట్ సిద్ధమవుతోందని వెల్లడి
- ప్రపంచ అనిశ్చితుల మధ్య కూడా భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని స్పష్టం



2లో

ఈ నెలే పార్లమెంట్ ప్రత్యేక భేటీ..

ఆ రెండు కీలక బిల్లులపైనే చర్చ!

- ఈ నెలలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించే అవకాశం
- మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై కేంద్రం దృష్టి
- ఏప్రిల్ 17న లోక్‌సభలో వీగిపోయిన రాజ్యాంగ సవరణ బిల్లు
- బిల్లుల ఆమోదానికి పార్లమెంట్‌లో ప్రత్యేక మెజారిటీ తప్పనిసరి
- డీఎంకే సహా పలు పార్టీల మద్దతు కోసం కేంద్రం ప్రయత్నాలు



మహిళా రిజర్వేషన్లు, లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ నెలలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. లోక్‌సభలో ఈ బిల్లులను ఆమోదింపజేసేందుకు అవసరమైన మద్దతు తమకు ఉందని కేంద్రం ధీమాగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్

తరువాయి 2లో

కార్లు ఇక్కడే తయారు చేయండి

హైదరాబాద్ : కార్ల తయారీకి తెలంగాణను అనువైన ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, హైదరాబాద్‌లో హ్యుందాయ్ కార్ల తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని ఆ సంస్థ యాజమాన్యాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. రాష్ట్రంలో తయారీ రంగాన్ని ప్రోత్సహించేందుకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. జహీరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న హ్యుందాయ్ గ్లోబల్ ఆర్ అండ్ డీ కేంద్రానికి సంబంధించిన పెండింగ్ అనుమతులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బోధి పెవిలియన్‌లో శుక్రవారం 'హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్' మేనేజింగ్ డైరెక్టర్ చాంగ్యూన్ చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రితో సమావేశమైంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలు, జహీరాబాద్‌లో ప్రతిపాదిత ప్రాజెక్టు పురోగతిపై చర్చించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లోని 'నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ జోన్'లో రూ.8,528 కోట్ల పెట్టుబడితో 'హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజినీరింగ్ ఇంటిగ్రేటెడ్ గ్లోబల్ ఆర్ అండ్ డీ' కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. 678 ఎకరాల్లో విడతల వారీగా అభివృద్ధి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం 4,276 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ప్రాజెక్టు పురోగతిని హ్యుందాయ్ ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. రాబోయే కొద్ది నెలల్లోనే ఆర్ అండ్ డీ కేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగేందుకు ప్రభుత్వం సహకరించాలని కోరారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్‌రెడ్డి.. అవసరమైన అనుమతుల ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

పారిశ్రామిక విస్తరణకు చర్యలు

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక మొబిలిటీ క్లస్టర్ల అభివృద్ధితో వాహన తయారీ రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుంది. పెరిఅర్బన్ రీజియన్ (ఫ్యూర్) వంటి ప్రణాళికల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక విస్తరణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తయారీ రంగంలో పెట్టుబడులకు తెలంగాణ అనువైన వేదికగా నిలుస్తుంది'' అని సీఎం వివరించారు.

* **ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్‌కు హాజరవ్వండి**

తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో 2024 ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం.. హ్యుందాయ్ ప్రతినిధులతో చర్చలు జరిపింది. అనంతరం 2025 జూన్‌లో హ్యుందాయ్ ఆర్ అండ్ డీ కేంద్రం ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో భారీ శాటిలైట్ నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సీఎం రేవంత్‌రెడ్డి.. హ్యుందాయ్ ప్రతినిధి బృందానికి వివరించారు.

పారిశ్రామికాభివృద్ధిలో
పరస్పర సహకారం

హైదరాబాద్: పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు. డిసెంబరు 7 నుంచి 9 వరకు హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమిట్ 2026'కు హాజరు కావాలని కర్ణాటక పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) సహకారంతో బెంగళూరులో శుక్రవారం నిర్వహించిన కర్ణాటక పారిశ్రామికవేత్తల సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ''విజ్ఞానం, ఆవిష్కరణలు, పారిశ్రామిక రంగాల్లో బెంగళూరు ఎనలేని ప్రగతి సాధించింది. అలాగే హైదరాబాద్ ఏరోస్పేస్ పార్కుల్లో విమాన ఇంజిన్ల విడిభాగాల తయారీ, జీనోమ్‌వ్యాలీలో వ్యాక్సిన్ల ఉత్పత్తి, తెలంగాణ పారిశ్రామిక క్లస్టర్లలో ఎలక్ట్రానిక్స్ తయారీ వంటి రంగాల్లో పరస్పర సహకారానికి విస్తృత అవకాశాలున్నాయి. బెంగళూరులో విమాన ఇంజిన్ల రూపకల్పన జరిగితే.. హైదరాబాద్‌లోని ఏరోస్పేస్ పార్కుల్లో వాటి విడిభాగాల తయారీ చేపట్టవచ్చు. బెంగళూరులోని బయోటెక్ ప్రయోగశాలల్లో అభివృద్ధి చేసిన వ్యాక్సిన్లను హైదరాబాద్ జీనోమ్‌వ్యాలీలో భారీస్థాయిలో ఉత్పత్తి చేయవచ్చు. బెంగళూరులో రూపొందిస్తున్న చిప్‌లను.. తెలంగాణలోని ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్ల ఉత్పత్తుల్లో వినియోగించడం ద్వారా రెండు రాష్ట్రాలు లబ్ధి పొందవచ్చు.

ఈ నెలే పార్లమెంట్ ప్రత్యేక భేటీ.. ఆ రెండు కీలక బిల్లులపైనే చర్చ!

మహిళా రిజర్వేషన్లు, లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ నెలలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. లోక్‌సభలో ఈ బిల్లులను ఆమోదింపజేసేందుకు అవసరమైన మద్దతు తమకు ఉందని కేంద్రం ధీమాగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్), ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ అంశాలపై ప్రతిపక్షాల నిరసనలు కొనసాగుతున్నాయి. ప్రతిపాదిత బిల్లులకు మద్దతు కూడగట్టేందుకు కేంద్రం ప్రతిపక్ష పార్టీలతోనూ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ ఏడాది ఏప్రిల్ 17న బడ్జెట్ సమావేశాల సందర్భంగా నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలుకు సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. దీంతో ఈసారి బిల్లులను ఆమోదింపజేసుకోవడం కేంద్రానికి కీలకంగా మారింది.

రెండు వంతుల మెజారిటీ అవసరం

రాజ్యాంగ సవరణ బిల్లుల ఆమోదానికి పార్లమెంట్‌లో ప్రత్యేక మెజారిటీ అవసరం. లోక్‌సభలో ప్రస్తుతం 540 మంది సభ్యులుండగా, మొత్తం సభ్యుల్లో మూడింట రెండొంతుల మద్దతు కీలకం. ఈ లెక్కన సుమారు 360 మంది సభ్యుల మద్దతు అవసరం. ఎన్డీయేకు లోక్‌సభలో మెజారిటీ ఉన్నప్పటికీ, రాజ్యాంగ సవరణకు అవసరమైన సంఖ్యాబలం విషయంలో సవాళ్లు ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వానికి మద్దతు పెరిగిందని, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20 మంది ఎంపీలు, శివసేన (యూబీటీ)కి చెందిన ఆరుగురు ఎంపీలు అధికార పక్షం వైపు మారారని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. అయితే బిల్లుల ఆమోదానికి అవసరమైన సంఖ్యాబలంపై తుది స్పష్టత ఓటింగ్ సమయంలోనే రానుంది.

డీఎంకేతో చర్చలు

బిల్లులకు మద్దతు కూడగట్టేందుకు డీఎంకేతో కేంద్రం చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. తమిళనాడు ఎన్నికల తర్వాత కాంగ్రెస్‌తో ఆ పార్టీ విభేదాలు రావడం, ఇండియా కూటమి నుంచి బయటకు రావడం నేపథ్యంలో ఈ సంప్రదింపులకు ప్రాధాన్యం ఏర్పడింది. మరికొన్ని చిన్న ప్రతిపక్ష పార్టీలతోనూ కేంద్రం మాట్లాడుతున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆగస్టు 13న ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ఇంకా అధికారికంగా ప్రొరోగేషన్ ప్రకటించలేదు. దీంతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించేందుకు అవకాశం ఉందని సమాచారం. అక్టోబర్ 26, 27 తేదీల్లో సంవిధాన్ సదన్‌లో జరగనున్న 12వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరమ్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక సమావేశాల తేదీలను ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. సమావేశాలకు వారం రోజుల ముందుగా నోటీసు ఇచ్చే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం ప్రారంభం

ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తన సేవా కార్యక్రమాలను మరింత విస్తరించింది. విజయవాడలోని స్టెల్లా కళాశాల సమీపంలో నూతనంగా నిర్మించిన ట్రస్ట్ భవనాన్ని, రక్తనిధి కేంద్రాన్ని ఆ సంస్థ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గతేడాది శంకుస్థాపన జరుపుకున్న ఈ భవన నిర్మాణాన్ని ట్రస్ట్ విజయవంతంగా పూర్తి చేసింది. విజయవాడ పరిసర ప్రాంతాల్లోని పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా బ్లడ్ బ్యాంక్‌తో పాటు, తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ఉచితంగా రక్తాన్ని అందించేందుకు ప్రత్యేకంగా తలసేమియా కేర్ సెంటర్‌ను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రారంభమైన నాటి నుంచి తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలకు విస్తృతంగా వైద్య ఆరోగ్య సేవలు అందిస్తోంది. ఇప్పటికే గుంటూరు, విశాఖపట్నం, తిరుపతి, రాజమహేంద్రవరంలో రక్తనిధి కేంద్రాలను నిర్వహిస్తుండగా, తాజాగా విజయవాడలోనూ ఈ సేవలు ప్రారంభమయ్యాయి. వీటితో పాటు అన్ని నియోజకవర్గాల్లో 'ఎన్టీఆర్ ఆరోగ్య రథం' పేరుతో మొబైల్ క్లినిక్‌ల ద్వారా కూడా వైద్య సేవలను ప్రజల వద్దకే తీసుకెళుతోంది.

డీఎంకే, ఏఐఏడీఎంకేలకు ఒకే సంస్థ నుంచి
రూ.260 కోట్ల విరాళాలు!

తమిళనాడు రాజకీయాల్లో బద్ధ విరోధులైన డీఎంకే, ఏఐఏడీఎంకేలకు ఒకే సంస్థ నుంచి భారీగా నిధులు అందిన విషయం వెలుగులోకి వచ్చింది. కోల్‌కతా కేంద్రంగా పనిచేసే టైగర్ అసోసియేట్స్ అనే లాటరీ సంస్థ, 202526 ఆర్థిక సంవత్సరంలో ఈ రెండు పార్టీలకు కలిపి ఏకంగా రూ. 260 కోట్ల విరాళాలు అందించింది. ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికల ద్వారా ఈ కీలక సమాచారం బయటపడింది. టైగర్ అసోసియేట్స్ సంస్థ, ఏఐఏడీఎంకేకు ఆరు లావాదేవీల ద్వారా రూ. 135 కోట్లు, డీఎంకేకు 14 లావాదేవీల ద్వారా రూ. 125 కోట్లు విరాళంగా ఇచ్చింది. ఇది ఆ ఏడాది ఆయా పార్టీలకు అందిన మొత్తం విరాళాల్లో చాలా పెద్ద మొత్తం. ఏఐఏడీఎంకేకు వచ్చిన మొత్తం విరాళాలు రూ. 161.36 కోట్లు కాగా, అందులో దాదాపు 81 శాతం వాటా టైగర్ అసోసియేట్స్ నుంచే రావడం గమనార్హం. అదేవిధంగా, డీఎంకేకు అందిన రూ. 191.19 కోట్ల విరాళాల్లో 65 శాతానికి పైగా ఇదే సంస్థ నుంచి సమకూరింది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఈ సంస్థ ఇచ్చిన విరాళాలు రెట్టింపు కంటే ఎక్కువగా ఉన్నాయి. 202425లో ఈ రెండు పార్టీలకు కలిపి రూ. 110 కోట్లు ఇచ్చిన టైగర్ అసోసియేట్స్, గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో మొత్తం రూ.370 కోట్లు అందించింది.

శాంటియాగో మార్టిన్‌తో సంబంధాలు

ఈ సంస్థకు ప్రముఖ లాటరీ వ్యాపారి శాంటియాగో మార్టిన్‌తో సంబంధాలు ఉన్నాయి. టైగర్ అసోసియేట్స్ భాగస్వామిగా ఉన్న సుబ్బయ్యన్ నాగరాజన్, మార్టిన్‌కు చిరకాల సహచరుడు. కార్పొరేట్ రికార్డుల ప్రకారం, వీరిద్దరూ మరో సంస్థలో కూడా భాగస్వాములుగా ఉన్నారు. గతంలో సుప్రీంకోర్టు రద్దు చేసిన ఎలక్టోరల్ బాండ్ల పథకంలో అతిపెద్ద కొనుగోలుదారుగా మార్టిన్‌కు చెందిన ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ నిలిచింది. ఆ సంస్థ డీఎంకేకు బాండ్ల రూపంలో రూ. 509 కోట్లు ఇచ్చింది. అయితే, ఫ్యూచర్ గేమింగ్, టైగర్ అసోసియేట్స్ వేర్వేరు సంస్థలని, టైగర్ అసోసియేట్స్ ఇచ్చిన విరాళాలకు మార్టిన్ వ్యక్తిగతంగా నిధులు సమకూర్చారా అనే దానికి ప్రత్యక్ష ఆధారాలు లేవని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

ఇతర ట్రస్టుల నుంచి కూడా

టైగర్ అసోసియేట్స్‌తో పాటు పలు ఎలక్టోరల్ ట్రస్టులు కూడా ఈ పార్టీలకు భారీగా నిధులు సమకూర్చాయి. ట్రయంఫ్ ఎలక్టోరల్ ట్రస్ట్ డీఎంకేకు రూ.15 కోట్లు, ఏఐఏడీఎంకేకు రూ.5 కోట్లు ఇవ్వగా, జైభారత్ ఎలక్టోరల్ ట్రస్ట్ వరుసగా రూ.4 కోట్లు, రూ.3 కోట్లు అందించింది. ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ డీఎంకేకు రూ.25 కోట్లు విరాళంగా ఇచ్చింది. ఈ మూడు ట్రస్టులు, టైగర్ అసోసియేట్స్ కలిపి అందించిన విరాళాలు రూ.312 కోట్లు. అంటే, ఈ రెండు పార్టీల మొత్తం విరాళాల్లో ఇది సుమారు 88.5 శాతం. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు, ముఖ్యంగా 2026 ఫిబ్రవరి, మార్చిలో ఈ భారీ విరాళాల బదిలీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కీలక ఎన్నికల ముందు తమిళనాడులోని ప్రధాన ద్రవిడ పార్టీల రాజకీయ నిధులు కేవలం కొద్దిమంది వనరులపైనే కేంద్రీకృతమై ఉన్నాయనడానికి ఈ నివేదికలు అద్దం పడుతున్నాయి.

మున్సిపల్ ఎన్నికలు
కూటమి సీట్ల లెక్క తేలింది!

ఆంధ్రప్రదేశ్‌లో అధికార టీడీపీ జనసేన బీజేపీ కూటమి రాబోయే పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. 2026లో జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి మిత్రపక్షాల మధ్య సీట్ల పంపకం ప్రక్రియను పూర్తి చేసింది. రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్లు, 106 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు గాను ఏ పార్టీ ఎక్కడ పోటీ చేయాలో స్పష్టతనిస్తూ కూటమి నాయకత్వం తుది నిర్ణయం తీసుకుంది. ఈ పంపకాల్లో, ఇటీవలి సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే తెలుగుదేశం పార్టీకి సింహభాగం దక్కింది.

కార్పొరేషన్ల కేటాయింపు ఇలా..

రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్ల విషయానికి వస్తే, టీడీపీ 11 స్థానాల్లో పోటీ చేయనుంది. జనసేన పార్టీకి 4, బీజేపీకి 2 కార్పొరేషన్లను కేటాయించారు. గ్రేటర్ విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి వంటి కీలక నగరాల భవిష్యత్తును ఈ పంపకం నిర్దేశించనుంది. విశాఖ, గుంటూరు, తిరుపతి, మచిలీపట్నం వంటి ప్రధాన కార్పొరేషన్లను టీడీపీ తన వద్ద ఉంచుకోగా, విజయవాడ, కాకినాడ, శ్రీకాకుళం, ఏలూరు కార్పొరేషన్లలో జనసేన అభ్యర్థులు బరిలోకి దిగనున్నారు. ఇక, రాజమహేంద్రవరం, అనంతపురం కార్పొరేషన్లను బీజేపీకి కేటాయించారు. మొత్తం మీద చూస్తే, 123 పట్టణ స్థానిక సంస్థల్లో టీడీపీ 89, జనసేన 25, బీజేపీ 9 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. సార్వత్రిక ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో, రెండేళ్ల ముందుగానే స్థానిక సంస్థల ఎన్నికలకు పక్కా ప్రణాళికతో సిద్ధమవడం ద్వారా క్షేత్రస్థాయిలో తమ పట్టును మరింత పటిష్టం చేసుకోవాలని కూటమి భావిస్తున్నట్లు ఈ సీట్ల పంపకం స్పష్టం చేస్తోంది.

ఆర్థికాభివృద్ధికి కీలక ముందడుగు

భారత్ అమెరికా మధ్య ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందం త్వరలోనే కార్యరూపం దాల్చనుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అమెరికాతో జరుగుతున్న చర్చలు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయని ఆమె తెలిపారు. బ్యాంకాక్‌లో నిర్వహిస్తున్న ఐఎంఎఫ్ ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల్లో భాగంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఒప్పందానికి సంబంధించిన మొదటి దశ ఇప్పటికే ఖరారైందని, ప్రస్తుతం దీనికి సంబంధించిన న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్ట్) సిద్ధం చేస్తున్నట్లు వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తనకు వివరించారని నిర్మల తెలిపారు. త్వరలోనే ఈ ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వాణిజ్యంతో పాటు, ఇరు దేశాల ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో భారత ఆర్థిక వ్యవస్థ పనితీరుపై కూడా మంత్రి ప్రసంగించారు. అంతర్జాతీయంగా అనేక అనిశ్చితులు నెలకొన్నప్పటికీ, భారత్ స్థిరమైన వృద్ధిని సాధిస్తోందని పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి తదుపరి కాలంలో, గత నాలుగైదేళ్లుగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా భారత్ నిలిచిందని ఆమె గుర్తుచేశారు. ప్రభుత్వం అనుసరిస్తున్న సమ్మిళిత వృద్ధి విధానాలు, నైపుణ్యాభివృద్ధిలో పెట్టుబడులు, కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ వంటి చర్యల వల్లే ఇది సాధ్యమైందని ఆమె వివరించారు. ప్రజాధనం వినియోగం పట్ల ప్రభుత్వానికి పూర్తి జవాబుదారీతనం ఉందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

పిల్లల సోషల్ మీడియా భద్రత..
కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసులు

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల వల్ల పిల్లలు ఎదుర్కొంటున్న ప్రమాదాల నుంచి వారిని రక్షించేందుకు సమగ్రమైన, పటిష్ఠమైన నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పందించింది. ఈ విషయంపై ఈరోజు కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు విచారణ చేపట్టింది. 'ది ఎమరాల్డ్ హైట్స్ ఇంటర్నేషనల్ స్కూల్', దాని డైరెక్టర్ సిద్ధార్థ్ సింగ్ గిర్నార్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. సోషల్ మీడియా వాడకానికి కనీస వయసు నిబంధనలు, ఆన్‌లైన్ వేధింపుల నుంచి రక్షణ కల్పించే మార్గదర్శకాలు రూపొందించాలని వారు తమ పిటిషన్‌లో కోరారు. కేంద్ర ప్రభుత్వం, మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ, న్యాయ మంత్రిత్వ శాఖ, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ను ప్రతివాదులుగా చేర్చారు. ఇప్పటికే ఇలాంటి అంశంపై పెండింగ్‌లో ఉన్న మరో కేసుతో ఈ పిటిషన్‌ను ధర్మాసనం జతచేసింది. తదుపరి విచారణను డిసెంబర్ 3వ తేదీకి వాయిదా వేసింది.

విమాన టికెట్ల ధరలకు కళ్లెం.. కేంద్రం ముందడుగు

దేశంలో విమాన ఛార్జీల నియంత్రణ దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. భారత విమానయాన రంగాన్ని క్రమబద్ధీకరించేందుకు తీసుకువచ్చిన "భారతీయ వాయుయాన్ అధినియమ్ 2024" చట్టం కింద రూపొందించిన నిబంధనలకు పరిపాలనాపరమైన ఆమోదం లభించిందని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలియజేసింది. రాబోయే రెండు వారాల్లో ఈ నిబంధనలను నోటిఫై చేసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. శుక్రవారం జరిగిన విచారణలో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ ఆర్. మహదేవన్, జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్‌లతో కూడిన ధర్మాసనానికి ఈ వివరాలను వెల్లడించారు. నిబంధనలను ఇప్పటికే ఖరారు చేసినట్లు ఆయన కోర్టుకు వివరించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం, నోటిఫై చేసిన నిబంధనల ప్రతిని తమ ముందు ఉంచాలని కేంద్రాన్ని ఆదేశిస్తూ, తదుపరి విచారణను నవంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది. విమానయాన రంగంలో పారదర్శకతను పెంచడంతో పాటు ప్రయాణికుల ప్రయోజనాలను కాపాడేందుకు స్వతంత్ర నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ సామాజిక కార్యకర్త ఎస్. లక్ష్మీనారాయణన్ సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు. ప్రైవేట్ విమానయాన సంస్థలు టికెట్ ధరలను, అనుబంధ ఛార్జీలను ఇష్టానుసారంగా పెంచకుండా నియంత్రించేందుకు పటిష్ఠమైన మార్గదర్శకాలు రూపొందించాలని ఆయన తన పిటిషన్‌లో అభ్యర్థించారు. బ్రిటిష్ కాలం నాటి 'ఎయిర్‌క్రాఫ్ట్ యాక్ట్ 1934' స్థానంలో కేంద్ర ప్రభుత్వం ఈ "భారతీయ వాయుయాన్ అధినియమ్ 2024"ను తీసుకువచ్చింది. విమానాల డిజైన్, తయారీ, నిర్వహణ, వినియోగం, అమ్మకాలు, ఎగుమతి, దిగుమతి వంటి అన్ని కీలక అంశాలను పర్యవేక్షించేందుకు ఈ చట్టం ఒక ఆధునిక చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను కల్పిస్తుంది. ఈ ముసాయిదాను సుప్రీంకోర్టుకు కేంద్రం ఇటీవలే అందించింది.

శేరిగూడలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్:ఫరూఖ్నగర్ మండలంలోని శేరిగూడ గ్రామంలో నూతన రేషన్ (స్మార్ట్) కార్డుల పంపిణీ పండుగ వాతావరణంలో ప్రారంభమైంది. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అర్హులైన పేద కుటుంబాలకు గ్రామ సర్పంచ్ కొండం శారద శంకరయ్య గౌడ్,ఉప సర్పంచ్ మల్కయ్య గారి గోవర్ధన్ రెడ్డి సంయుక్తంగా నూతన స్మార్ట్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి. స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు,నాయకులు,పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

*** మంత్రి క్యాంప్ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ :బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి,సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు.మహిళా కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయం (ఇందిరా భవన్) లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు తీరక్క పూలతో బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మల చుట్టూ చేరి ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎగ్గడి సుజాత, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య నరసింహ, సూరెడ్డి సరస్వతి, స్వాతి కరుణాకర్ రెడ్డి, సదా లక్ష్మీ, స్వరూప, రుద్ర, పద్మ, నారాయణమ్మ, వెంకటమ్మ, సరోజ, నిర్మల, పెరిక లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

భక్తిభావంతో పాటు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి

*** ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం :కొత్తగూడెం పట్టణ పరిధిలోని దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గాజులరాజం బస్తి, నెహ్రూ బస్తి తదితర ప్రాంతాల్లో ఉత్సవ కమిటీలు ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారి మండపాలను శుక్రవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటామన్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, కార్పొరేటర్లు, నాయకులు గడ్డం శాంతిప్రియ, దాసరి శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, గడ్డం రాజయ్య, ప్రభాకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు



రఘునాథపల్లి/జనగామ, ప్రజాస్ఫూర్తి: హైదరాబాద్-వరంగల్ జాతీయ రహ దారి పై జిల్లా లోని రఘునాథపల్లి మం డలం నిడిగొండ సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా వెళ్తున్న బైక్ అదుపుతప్పి ముందు వెళ్తున్న లారీని ఢీకొనడంతో బైక్‌పై ప్రయాణిస్తున్న యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమ నించిన స్థానికులు వెంటనే 108 అంబు లెన్స్‌కు సమాచారం అందించారు. ఘ టనా స్థలానికి చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

*** ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఐడీఓసీ ఆవరణలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరై బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ రకాల రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు ఆకట్టుకోగా, మహిళా అధికారులు, ఉద్యోగులు ఆటపాటలు,కోలాటాలతో సందడి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సమష్టిగా వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు.కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, యువజన క్రీడల శాఖ అధికారి రఘు, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డీఆర్‌డీఓ బాలకృష్ణ, సీపీఓ కృష్ణయ్య, ఎస్సీ అభివృద్ధి అధికారి సుకీర్తి జై భీం, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి షఫీ సర్కార్, జిల్లా అధ్యక్షుడు బూరుగు రవి, కార్యదర్శి దశరథం, వివిధ శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

*** అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి :జిల్లాలో వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ ఆదేశించారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావుతో కలిసి ఆయన వివిధ అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ, వి.ఓ., అంగన్‌వాడీ భవన నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు లేని వాటిని గుర్తించి, వాటి నిర్మాణాలకు వెంటనే మంజూరు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలు, ఆశ్రమ పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్లఏర్పాటుకు చర్యలుతీసుకోవాలని తెలిపారు.జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని, పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి వాటిని పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అటవీ భూములకు సంబంధించిన సమస్యల కారణంగా అభివృద్ధి పనులకు ఆటంకాలు ఎదురవుతున్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించాలని అదనపు కలెక్టర్ సూచించారు. నిబంధనలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ స్థలాలను ఎంపిక చేసేందుకు చర్యలు చేపట్టాలని, ఈ ప్రక్రియలో అటవీ శాఖతో పాటు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు.జిల్లాలో అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉండకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, పనుల పురోగతిపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని యువరాజ్ మర్మాట్ సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక సంస్థల అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ అధికారులు సేవలు ప్రశంసనీయం...

*** టీ డబ్ల్యూ ఎం ఎఫ్ జిల్లా ఇంచార్జీ గుండా ఉపేందర్ రెడ్డి**



కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: కూసుమంచి మండల పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా బాధ్యతలు నిర్వహించిన నాగరాజు విధుల్లో భాగంగా బదిలీ పై వెళ్తున్న సందర్భంగా వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేస్తూ వారిని శాలువాతో సన్మానం చేశారు. గడిచిన రెండు సంవత్సరాలు పైగా కూసుమంచి మండలంలో ఎంతో బాధ్యతాయుతంగా వారి విధులు నిర్వహిస్తూ, శాంతి భద్రతా పరిరక్షణ లో ఎక్కడ రాజీపడకుండా , ప్రజలకు కొంచెం కూడా ఇబ్బందులు కలగకుండా ఓర్పుతో విధులు నిర్వం చడం అభినందియం అని, మళ్ళీ వారు ఉన్నత అధికారిగా ప్రమోషన్ పొంది కూసుమంచి సర్కిల్ పరిధిలో వారు తిరిగి విధులు నిర్వహిస్తారు అని ఆశించడం జరిగింది.నూతన ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన సతీష్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, శాంతి భద్రతా పరిరక్షణ కోసం నిరంతరం బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ, గంజాయి , డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు మండల పరిధిలో రాకుండా గతంలో లాగా ఉక్కుపాదం మోపి, ప్రజల మన్ననలు పొందాలి అని కోరడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎస్ ఐ గా బాధ్యతలు చేపట్టిన సతీష్ ని ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగినది. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దాసరి వెంకటేశ్వర్లు, మంద చంద్ర శేఖర్ గౌడ్, సీనియర్ పాత్రికేయులు సలవాది వేణు, ఫోటోగ్రాఫర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీ కళ్యాణ రాముని దివ్య దర్శనం

*** శ్రీరాముని విగ్రహం, పాదుకలు, ధనస్సు బాణాలకు ప్రత్యేక పూజలు.**



జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణంలోని శ్రీ నగేశ్వర వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం అయోధ్య శ్రీ కళ్యాణ రాముని దివ్యదర్శనాన్ని భక్తులకు కల్పించారు. శ్రీ కళ్యాణ రాముని దేవాలయ వ్యవస్థాపకులు చల్లా శ్రీనివాస శర్మ తీసుకువచ్చిన శ్రీరాముని దివ్య విగ్రహం, పవిత్ర పాదుకలు, ధనస్సు, బాణాలను భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణ సమయంలో ఐదు వెండి ఇటుకలను సమర్పించిన శ్రీనివాస శర్మ,శ్రీరామ పాదుకలతో దేశవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా అయోధ్యలో అన్నదాన కార్యక్రమాలు, ఉచిత అన్న ప్రసాద వితరణ సేవలను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి సేవాసమితి ట్రస్ట్ చైర్మన్ పజ్జూరి గోపయ్య, దేవాలయ కమిటీ అధ్యక్షులు రామిని శివుడు, కోశాధికారి గట్టు రాధాకిషన్,ట్రస్ట్ సభ్యులు మహంకాళి హరిశ్చంద్ర గుప్త,పుల్లూరు శ్రీనివాస్,తడకమల నరసింహారావు, ఎర్రం హనుమంతరావు, లగిశెట్టి వీరలింగం, రామిని గణేష్, రమేష్, దేవాలయ పూజారి అవ్వారు నరసింహ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో భక్తుల రద్దీ

*** భద్రత ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ జానకి షర్మిల**



ప్రజాస్ఫూర్తి,భైంసా: నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో మూలనక్షత్రం సందర్భంగా నిర్వహిస్తున్న మహా అక్షరాభ్యాస కార్యక్రమానికి భారీగా భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో నిర్మల్ జిల్లా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. ఆలయ పునర్నిర్మాణ పనుల కారణంగా ఈసారి ఉత్సవాలు బాలాలయంలో నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, నిర్మల్ డీఎస్పీ పి. శ్రీనివాస్‌లతో కలిసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. సుమారు 200 మంది పోలీసు సిబ్బందితో నిర్వహిస్తున్న బందోబస్తును సమీక్షించి, భక్తుల రద్దీకి అనుగుణంగా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. గోదావరి ఘాట్లు, అక్షరాభ్యాస మండపాలు, క్యూలైన్లు, ట్రాఫిక్, పార్కింగ్ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశించారు. నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్న ప్రాంతాల్లోకి భక్తులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నారులు, మహిళలు, వృద్ధుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ, వారికి సహకరించి ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకోవాలని, తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించుకోవాలని సూచించారు.

త్రిశక్తి క్షేత్రంలో కొనసాగుతున్న ఉత్సవాలు



వలిగొండ, ప్రజాస్ఫూర్తి :వలిగొండ మండల కేంద్రంలోని త్రిశక్తి ఆలయంలో దేవి శివ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆరవ రోజు కూడా పలు కార్యక్రమాలను నిర్వహించారు అమ్మవార్లను రాజరాజేశ్వరి దేవి అలంకారం మహంకాళి మహాలక్ష్మి మహాసరస్వతి అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకం ఇంకా లలిత పారాయణం లక్ష పుష్పార్చన చతుశేష్టి పూజ పల్లకి సేవ తదితర కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో భిన్నూరి గోపాలకృష్ణ కమలాకర్ శర్మ భక్తులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి):రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు తక్షణ వైద్యసేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం రహత్ పథకాన్ని అమలు చేస్తోందని ఆర్టీఓ శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం చెల్పూర్ చౌరస్తాలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ పథకం కింద అర్హులైన ప్రమాద బాధితులు గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు, ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల పాటు నగదు రహిత వైద్య చికిత్స పొందవచ్చని పేర్కొన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు కలెక్టరేట్, బస్‌స్టాండ్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, రద్దీ ప్రాంతాల్లో పోస్టర్లు, బ్యానర్లు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా డీఆర్ఎం లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రమాద బాధితులకు సకాలంలో వైద్యం అందించడంలో శాఖల సమన్వయం, ప్రజల సహకారం కీలకమని అన్నారు. కార్యక్రమంలో ఏఎంవీఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో జాప్యం వద్దు

*** ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): మున్సిపాలిటీ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీలో నిర్వహించిన సమీక్షలో రహదారుల విస్తరణ, పైప్‌లైన్లు, విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై పురోగతిని సమీక్షించారు.అంబేడ్కర్ సెంటర్ నుంచి కృష్ణకాలనీ, ఓసీ2 వరకు రహదారుల విస్తరణలో భాగంగా పైప్‌లైన్లు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి అంచనాలు రూపొందించాలని సూచించారు. అనవసర ఖర్చులు తగ్గించి, నిర్దేశిత బడ్జెట్‌లో నాణ్యతతో పనులు పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మౌలిక సదుపాయాలను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పనుల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, కమిషనర్ ఉదయ్‌కుమార్, సింగరేణి, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది

*** న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్**



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్:నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని నేటి యువత దేశభక్తి పెంపొందించుకోవాలని మాస్టర్ అహ్మద్ ఖాన్ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కి చెందిన సుమారు 50 మంది విద్యార్థులకు వారి ప్రతిభని గుర్తించి వివిధ కెటగిరిలో బెల్టులు, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రాండ్ మాస్టర్ బాలరాజ్ పాల్గొని అర్హులైన విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ బాలరాజ్ మాట్లాడుతూ నేడు యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారారని భాద్యతలు మరిచిపోయారాని అన్నారు. ఇప్పటికైనా యువత చెడు వ్యాసనాలకు బానిసలుగా కాకుండా క్రమశిక్షణ, భాద్యతలు చేపట్టాలని అన్నారు. ముఖ్యంగా నేడు మహిళలకు, బాలికలకు రక్షణ లేకుండ పోయిందన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ విద్యార్థులకు కుంగ్ ఫు, కరాటే లాంటి విద్యాలను నేర్పాలని కోరారు. ఈ కార్యక్రమం లో కుంగ్ ఫు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మిషన్ వాత్సల్య పోస్టుల భర్తీకి రాత పరీక్షలు

*** 12 పోస్టులకు 229 దరఖాస్తులు.. 154 మంది హాజరు.**



జనగామ, ప్రజాస్ఫూర్తి : మిషన్ వాత్స ల్య పథకం కింద జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్‌లో 12 పోస్టుల భర్తీకి శుక్రవా రం కలెక్టరేట్‌లో రాత పరీక్షలు ప్రశాం తంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సం దీప్ కుమార్ ఝా పర్యవేక్షణలో జరిగి న ఈ పరీక్షలకు మొత్తం 229 మంది ద రఖాస్తు చేసుకోగా, 154 మంది హాజర య్యారు. 75 మంది గైర్హాజరయ్యారు. అనంతరం డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీస ర్‌తో పాటు ఐదు రకాల పోస్టులకు సం బంధించి 41 మంది అభ్యర్థులకు మౌ ఖిక పరీక్షలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, జిల్లా ఉపాధి అధికారి కుమారస్వామి, డీఎంహెచ్ఓ డాక్టర్ వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.


భక్తిశ్రద్ధలతో శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ యార్డులోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గ దేవి ఆలయంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మహాచండీ హోమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. వేద మంత్రోచ్చారణలు, ఆధ్యాత్మిక వాతావరణం నడుమ నిర్వహించిన పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, విద్యా విజ్ఞానాలతో వర్ధిల్లాలని కొప్పుల వేణారెడ్డి దంపతులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వుప్పల సత్యనారాయణ, ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మూల నక్షత్రం వేడుకలకు పోటెత్తిన భక్తులు

*** అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్**



ప్రజాస్ఫూర్తి, భైంసా:అక్షరాభ్యాసాలకు ప్రసిద్ధి చెందిన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో మూల నక్షత్రం వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. అమ్మవారి జన్మనక్షత్రం సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అర్ధరాత్రి నుంచే ఆలయానికి చేరుకున్న భక్తులతో క్షేత్రం కిటకిటలాడింది. వేకువజామున మూడు గంటల నుంచే అర్చకులు అక్షరాభ్యాస పూజలు ప్రారంభించారు.మూల నక్షత్రం సందర్భంగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు ఆయనను శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. పుష్కరాల లోపు ఆలయ అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు.

విబిజి రామ్ జీ పథకం ద్వారా అర్హులందరూ ఉపాధి పొందాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి,భైంసా: వివిజి రామ్ జీ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. శుక్రవారం భైంసా పట్టణంలోని సురలోక గార్డెన్స్ ఫంక్షన్ హాలులో, జోన్ 4, 5 లకు సంబంధించి వివిజి రామ్ జీ పథకం అమలుపై గ్రామీణ స్థాయి సూక్ష్మ ప్రణాళికపై కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఎల్ నినో వల్ల వ్యవసాయం తీవ్ర ప్రభావానికి లోనైందని అన్నారు. పంటల దిగుబడి తగ్గిపోయిందని, వ్యవసాయ రంగంలో ఉపాధి అవకాశాలు కూడా తగ్గే అవకాశం ఉందని పేర్కొన్నారు. జాబ్ కార్డు కలిగిఉన్న ప్రతి ఒక్కరు 125 రోజుల పని దినాలు పొందాలని సూచించారు. దీని ద్వారా పేదలకు ఆర్థిక స్వాంతన చేకూరుతుందని చెప్పారు. వివిజి రామ్ జీ కార్యక్రమం కింద పెద్ద ఎత్తున నీటి సంరక్షణ పనులను చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం అధిక ఉష్ణోగ్రతలు, లోటు వర్షపాతం కారణంగా భూగర్భ జలాలు తగ్గిపోయాయని, జలాశయాల్లో కూడా నీటి లభ్యత తక్కువగా ఉందని, నీటి సంరక్షణ చర్యలు పాటించడం ద్వారా భూగర్భ జలాల సంరక్షణకు తోడ్పడడం తోపాటు భవిష్యత్తు అవసరాలకు నీటి వనరులను కాపాడినట్లవుతుందని తెలిపారు.వివిజి రామ్ జీ ద్వారా ఉపాధి పొందేలా ప్రజల్ని అధికారులు ప్రోత్సహించాలన్నారు.ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ వివిజి రామ్ జీ పథకం ద్వారా అర్హులైన ప్రజలందరూ ఉపాధి పొందేలా ప్రజలను అధికారులు ప్రోత్సహించాలని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్రపంచాయతీరాజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ సుధాకర్, డిఆర్డిఓ విజయలక్ష్మి డిపిఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ తుకారాం, తహసిల్దార్ శశిభూషణ్, ఎంపిడివో పుష్పలత, ఇతర అధికారులు, ఆయా గ్రామాల సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, వివిజి రామ్ జీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*** కలెక్టర్ కె.హరిత..**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజాస్ఫూర్తి:మారుమూల ప్రాంతాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు వచ్చిన లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ రైలులోని వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కె.హరిత సూచించారు. శుక్రవారం కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబుతో కలిసి ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 5వ తేదీ వరకు లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలు సైతం నిర్వహిస్తారని పేర్కొన్నారు. కంటి, చెవి, ఆర్థోపెడిక్, చీలిక పెదవి, కాలిన గాయాలు, దంత వైద్యం, ప్లాస్టిక్ సర్జరీలకు సంబంధించిన సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ వైద్య సేవలపై గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, ఎక్కువ మంది ప్రయోజనం పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులకు సహకరించి, అవసరమైన వారు వైద్య సేవలు పొందాలని కోరారు. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు మాట్లాడుతూ..కాగజ్‌నగర్ ప్రాంతంలో రెండోసారి లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ ద్వారా వైద్య సేవలు అందించేందుకు ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగేంద్ర, తహసీల్దార్ మధుకర్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ రోహిణి, డాక్టర్ మనోహర్‌రెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజలు లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*** కలెక్టర్ కె.హరిత..**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజాస్ఫూర్తి:మారుమూల ప్రాంతాల ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు వచ్చిన లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ రైలులోని వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కె.హరిత సూచించారు. శుక్రవారం కాగజ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబుతో కలిసి ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 5వ తేదీ వరకు లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సలు సైతం నిర్వహిస్తారని పేర్కొన్నారు. కంటి, చెవి, ఆర్థోపెడిక్, చీలిక పెదవి, కాలిన గాయాలు, దంత వైద్యం, ప్లాస్టిక్ సర్జరీలకు సంబంధించిన సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ వైద్య సేవలపై గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించి, ఎక్కువ మంది ప్రయోజనం పొందేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులకు సహకరించి, అవసరమైన వారు వైద్య సేవలు పొందాలని కోరారు.సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు మాట్లాడుతూ.. కాగజ్‌నగర్ ప్రాంతంలో రెండోసారి లైఫ్‌లైన్ ఎక్స్‌ప్రెస్ ద్వారా వైద్య సేవలు అందించేందుకు ఇంపాక్ట్ ఇండియా ఫౌండేషన్ ముందుకు రావడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నాగేంద్ర, తహసీల్దార్ మధుకర్, మున్సిపల్ కమిషనర్ తిరుపతి, ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ రోహిణి, డాక్టర్ మనోహర్‌రెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందేలా చర్యలు

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**




ప్రజాస్ఫూర్తి,భైంసా: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్న నమ్మకం కలిగేలా అధికారులు, వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు.శుక్రవారం భైంసా పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బంది వివరాలతో పాటు ప్రతిరోజూ నమోదయ్యే ఓపీ, ఇన్‌పేషెంట్ విభాగంలో చికిత్స పొందుతున్నరోగులసంఖ్య,అందిస్తున్న వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది నిర్ణీత సమయానికి విధులకు హాజరై రోగులకు నిరంతరాయంగా సేవలు అందించాలని సూచించారు.ఆసుపత్రి నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించిన కలెక్టర్, అన్ని వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని ఆదేశించారు. డయాలసిస్ కేంద్రం, నవజాత శిశువుల విభాగం, రక్త పరీక్షల గది,మందుల గదితో పాటు ఇతర విభాగాలను పరిశీలించారు. ఆయా విభాగాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలను సకాలంలో నిర్వహించాలని సూచించారు.ఆసుపత్రికివచ్చే రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వైద్య సేవలు,మందులు, ఇతర సౌకర్యాలపై ఆరా తీశారు.ఆసుపత్రిలో పటిష్టమైన అగ్నిప్రమాద నివారణ వ్యవస్థ అందుబాటులో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అగ్నిమాపక పరికరాలను పరిశీలించి,వాటి పనితీరు, గడువు తేదీలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఆసుపత్రిలో 24గంటలూ సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ తనిఖీలో డీసీహెచ్ఎస్ కాశీనాథ్, తహసీల్దార్ శశిభూషణ్, మున్సిపల్ కమిషనర్ సంతోష్, ఇతర అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహన సదస్సు



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్ : చౌదర్ గూడా గ్రామంలో శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ అవగాహన సదస్సు షాద్నగర్ బ్రాంచ్ నాగరాజు ఆధ్వర్యంలో పర్వీన్ సుల్తానా ఎగ్జిక్యూటివ్ ఎంప్లాయ్ ఇన్సూరెన్స్ గురించి వివరించారు. శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అవగాహన సదస్సుకు వచ్చిన వారికి వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చౌదర్ గూడా సర్పంచ్ శ్వేతా చంద్రబాబు, అజర్, ఖాజా,రాఘవేందర్, ప్రకాష్,అన్వర్ , మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



లింగాల ఘణపురం/జనగామ, ప్రజా స్ఫూర్తి : తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవ సాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందారు.ఆలయానికి చేరు కున్న మాజీ మంత్రికి ఆలయ అర్చకు లు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలి కి స్వామివారి దర్శనం కల్పించారు. అ నంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సంద ర్భంగా ఆలయ ఆధ్యాత్మిక వాతావర ణం భక్తిశ్రద్ధలతో అలరించింది

పిఆర్టియుటిఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా సుంకరి బిక్షం గౌడ్



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ:నల్లగొండలో జరుగుతున్న పిఆర్ టీ యు ఆరవ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలొ పి ఆర్ టి యు రాష్ట్ర అధ్యక్షునిగా సుంకరి బిక్షం గౌడ్, ప్రధాన కార్యదర్శిగా డి మధుసూదన్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నిక అయిన సుంకరి బిక్షం, ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక అయిన మధుసూదన్ రెడ్డి ని రెండవ రోజు కౌన్సిల్ లో ఎన్నికల అధికారులుగా విచ్చేసిన పేరి వెంకట్ రెడ్డి, గుండు లక్ష్మణ్, మనోహర్ రావు లు ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే 72,457 ఆన్లైన్ సభ్యత్వం తో అతిపెద్ద సంఘమైన పిఆర్టియు సంఘ నూతన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎన్నుకోబడిన బిక్షంగౌడ్, మధుసూదన్ రెడ్డి కు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే గురుతరమైన బాధ్యత వీరిపై ఉన్నదని తెలియజేశారు..రాష్ట్ర పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పేరి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎంప్లాయిస్ హెల్త్ కార్డ్స్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదని, పిఆర్సి సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని తెలియ చేస్తూ రాబోయే గ్రాడ్యూయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో సుంకరి బిక్షం గౌడ్ కి రాష్ట్ర పెన్షనర్స్ సంఘం తరుపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. రాష్ట్ర సంఘ అధ్యక్షునిగా ఎన్నుకోబడిన భిక్షంగౌడ్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ, పట్టభద్రుల పరిష్కారం కోసం చట్టసభల్లో తన వానిని వినిపించడానికి మీ ముందుకు ఎమ్మెల్సీ అభ్యర్థిగా వస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి, పిఆర్టియు సంఘ అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి, జగన్మోహన్ గుప్తా, కోమటిరెడ్డి నరసింహారెడ్డి, ఆడిట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నారాయణరెడ్డి జానారెడ్డి, గీత, వాణి విజయలక్ష్మి, కళావతి, శ్రీవిద్య జానకి సత్యవతి, 33 జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు ,ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు

మార్నింగ్ వాకర్స్ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కుంభం చొరవ

*** వాకర్స్ తో కలిసి మార్నింగ్ వాకింగ్ చేసిన ఎమ్మెల్యే కుంభం**



భువనగిరి,ప్రజాస్ఫూర్తి:పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మార్నింగ్ వాకర్స్‌తో ఆయన మాట్లాడి, వారికి ఉన్న సమస్యలను, మైదానంలో కల్పించాల్సిన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు.మార్నింగ్ వాకర్స్ విజ్ఞప్తి మేరకు మైదానంలో ప్రహరీ గోడ నిర్మాణం, ఓపెన్ జిమ్ ఏర్పాటు, విద్యుద్దీపాల సౌకర్యం, వాకర్స్ ట్రాక్ అభివృద్ధి, మరుగుదొడ్ల నిర్మాణం, వాహనాల పార్కింగ్ సదుపాయాల కల్పన వంటి అంశాలను పరిశీలించారు. ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం వ్యాయామం, మార్నింగ్ వాక్ కోసం మైదానానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే గారు సంబంధిత అధికారులను ఆదేశించారు. మైదానాన్ని మరింత అభివృద్ధి చేసి, ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.అనంతరం స్థానిక నాయకులతో కలిసి అల్పాహారం చేస్తూ పలు స్థానిక అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి-రవికుమార్, వైస్ చైర్‌పర్సన్ పోతంశెట్టి మంజుల-వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో ఘనంగా ఏడవ రోజు బతుకమ్మ వేడుకలు



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణంలో గల జిల్లా కేంద్ర గ్రంథాలయ ఆవరణంలో బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఏడవ రోజు యాపకాయల బతుకమ్మ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ఉత్సాహంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలవటంతో పాటు ఐకమత్యానికి నిదర్శనం బతుకమ్మని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కార్యదర్శి కె. కరుణ కుమారి, గ్రేడ్ 2 గ్రంథపాలకురాలు ఎస్. లలిత కుమారి, జి. మణి మృదుల, గ్రంథాలయ ఇన్‌చార్జి నవీన్ కుమార్ , శ్రీనివాస్, నాగన్న, రవి, మధుబాబు, వాణి, రుక్మిణి, గీత, వినోద్, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సోమల తండాలో గుగులోతు లాలి మృతికి నివాళులర్పించిన పిల్లుట్ల రఘు



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి : గరిడేపల్లి మండలం సోమల తండాకు చెందిన గుగులోతు లాలి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లుట్ల రఘు సోమల తండాకు చేరుకుని, లాలి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.గ్రామం లోని అనారోగ్యంతో ఉన్నటువంటి కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్, రమణారెడ్డి, బచ్చలకూరి శీను (సర్పంచ్), కుకునూరి అంజయ్య, జమ్ము మక్త నాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాంబాబు, షేక్ దస్తగిరి, చంద్రయ్య, బండ్ల వెంకటరెడ్డి, గుగులోతు రవీందర్ నాయక్, బిచ్చు నాయక్, శంకర్ నాయక్, నాగేశ్వరరావు నాయక్, కమల నాయక్, చను నాయక్, సామ్యా నాయక్, భూక్య హేత, బాలు, రాముడు, మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి



ప్రజాస్ఫూర్తి ,జన్నారం:నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నూతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నందు నాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతంకై ప్రతి కమిటీ సభ్యులు ఒక సైనికుడిలా పని చేస్తూ పార్టీ బలోపేతానికై కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఎప్పటికప్పుడూ ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ సభ్యులకు శాలువాలు కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందునాయక్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సాహెల్ షా,పట్టణ అధ్యక్షులు మంద రాజేష్, మండల ప్రధాన కార్యదర్శులు మేకల మాణిక్యం, హేమంత్ చారి, ఆడయి హన్మంతరావు,ఉపాధ్యక్షులు కండ్లే చంద్రయ్య, ఆకుల సత్యనారాయణ, కార్యదర్శులు రవి నాయక్,పాపగౌడ్,మల్కా లక్ష్మణ్, జడి రాజేశ్వర్,పద్మారావు,నాయిని రమేష్ గౌడ్,సభ్యులు ఎండి అజార్,మర్రి పెల్లి చంద్రయ్య, లకావత్ తిరుపతి,కోడి జుట్టు రాజన్న, చుంచు నర్సయ్య,రాహుల్,తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 67 ఆరోగ్య శాఖ ఉద్యోగాలకు ప్రకటన



మహబూబాబాద్,
ప్రజాస్ఫూర్తి: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో ఖాళీగా ఉన్న 67 ఒప్పంద,బయటి వనరుల ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు. శీతలీకరణ యంత్ర మరమ్మతుదారు - 1, ప్రయోగశాల సాంకేతిక నిపుణుడు - 8, పల్లె దవాఖాన వైద్యాధికారి, ఎంఎల్ హెచ్ పి, సిహెచ్ వో - 15, కంటి సహాయకుడు - 3, ఎంబీబీఎస్ వైద్యులు, ఎండి వైద్యులు - 6, భౌతిక చికిత్స నిపుణుడు, వృత్తి చికిత్స నిపుణుడు - 4, సేవికలు, ఏఎన్ఎం - 18, మందుల నిపుణుడు - 5, సీనియర్ డాట్స్ ప్లస్ క్షయ, హెచ్ ఐవి పర్యవేక్షకుడు - 2, చిన్నపిల్లల వైద్య నిపుణుడు, వైద్యాధికారి - 4, జిల్లా లెక్కల అధికారి 1మొత్తం పోస్టులు: 67 ఖాళీలున్నాయని,అర్హులైన అభ్యర్థులు ఈ నెల 22 నుండి 29వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులు అందజేయాలని, ఎఫ్25, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, మహబూబాబాద్ చిరునామాకు స్వయంగా లేదా తపాలా ద్వారా పంపాలని తెలిపారు. దరఖాస్తు రుసుము సాధారణ అభ్యర్థులకు 500 రూపాయలు, వెనుకబడిన, షెడ్యూల్డు కుల, తెగల అభ్యర్థులకు 300 రూపాయలు చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు జిల్లా అధికారిక వెబ్ సైట్ చూడాలని సూచించారు.

నూతన కబడ్డీ అకాడమీ ఏర్పాటు



హుస్నాబాద్ ,ప్రజాస్ఫూర్తి:హుస్నాబాద్ నియోజకవర్గంలో క్రీడాభివృద్ధికి మరో ముందడుగు పడింది. రాష్ట్ర రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పొన్నం ప్రభాకర్ కృషితో హుస్నాబాద్ నియోజకవర్గంలో నూతన కబడ్డీ అకాడమీ ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి మంజూరు చేస్తూ జీవో జారీ చేసింది.యువతలో క్రీడా ప్రతిభను వెలికితీసి గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఈ అకాడమీ ఏర్పాటు కానుంది. ఈ అకాడమీ ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల యువ క్రీడాకారులకు కబడ్డీలో శిక్షణ పొందేందుకు అవకాశాలు మెరుగుపడనున్నాయి. బాలురు, బాలికలకు సమానంగా అవకాశం కల్పించడం ద్వారా క్రీడల్లో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడనుంది. హుస్నాబాద్ ప్రాంతంలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ అకాడమీ ఏర్పాటు కీలక అడుగుగా నిలవనుంది.ఇప్పటికీ హుస్నాబాద్ నియోజకవర్గంలోనీ గ్రామాలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కబడ్డీ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ గుర్తింపు సాధించారు.కబడ్డీ అకాడమీ ఏర్పాటుకు హుస్నాబాద్ నియోజకవర్గంలోని పల్లెల్లో మట్టిలో మాణిక్యాలు వెలికి తీసి అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను తయారు చేయవచ్చని నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్ నియోజకవర్గంలో క్రీడాకారులకు కొత్త అవకాశాలు అందుబాటులోకి రావడంపై నియోజకవర్గ ప్రజలు విద్యార్థులు యువత స్థానిక క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఫూలను పూజించే సంస్కృతి తెలంగాణకే సొంతం


*** మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉద్యోగుల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ,పూలను పూజించే సంస్కృతి కేవలం తెలంగాణలోనే ఉందని,దేశంలో ఎక్కడా లేనివిధంగా బతుకమ్మ ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, ప్రతి పథకాన్ని మహిళల పేరు మీదనే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం మహిళలతో కలిసి ఎమ్మెల్యే దంపతులు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. అత్యుత్తమ బతుకమ్మలు పేర్చిన శాఖలకు బహుమతులు ప్రధానం చేశారు.మొదటి బహుమతి రెవెన్యూ శాఖకు, రెండవ బహుమతి స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు,మూడవ బహుమతి గ్రామీణాభివృద్ధి శాఖకు, నాలుగవ బహుమతి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థకు, ఐదవ బహుమతి ఉద్యోగ సంఘాలకు అందజేశారు.అంతకుముందు కలెక్టర్ కార్యాలయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి వేడుకలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పురపాలక అధ్యక్షులు జ్యోతి,అదనపు కలెక్టర్లు అనిల్ కుమార్, పురుషోత్తం,జిల్లా అధికారులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

వడపర్తి ఆగ చెరువుకు కాలువ పనులు ప్రారంభోత్సవం

*** పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:భువనగిరి నియోజకవర్గంలో సాగునీటి సదుపాయాల అభివృద్ధిలో భాగంగా శుక్రవారం బస్వాపూర్ హై లెవల్ కెనాల్ నుంచి వడపర్తి ఆగ చెరువుకు నీటిని అందించే కాలువ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని కాలువ నిర్మాణం పనులను ప్రారంభించారు ఈ కాలువ నిర్మాణం పూర్తయితే వడపర్తి ఆగ చెరువుకు నీరు చేరడం వల్ల భువనగిరి, బీబీనగర్ రైతులకు సాగునీటి సదుపాయం మెరుగుపడనుంది. తద్వారా అనేక ఎకరాల వ్యవసాయ భూములకు నీరు అందడంతో పాటు రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి కష్టాలు తీరనున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,7.5 కిలోమీటర్ల పొడవున చేపట్టనున్న కాలువ పనులను రెండు నెలల్లో పూర్తి చేస్తామని** తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొంటూ, రైతులకు సాగునీరు అందించే ఈ పనుల ప్రారంభం చూస్తుంటే *దసరా పండుగ నాలుగు రోజుల ముందే పచ్చినంత ఆనందంగా ఉందని అన్నారు*ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తోటకూర మానస-సురేష్, ఆత్మకమిటీ చైర్మన్ ఎలిమినేటి కృష్ణారెడ్డి,భువనగిరి, చందుపట్ల పీఏసీఎస్ చైర్మన్లు పక్కిర్ కొండల్ రెడ్డి, జీలుగు సతీష్ పవన్, బీబీనగర్ పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, భువనగిరి, బీబీనగర్ పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎల్లంల జంగయ్య యాదవ్, సురకంటి సత్తిరెడ్డి, కూర వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఇతర నాయకులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు

రైతులకు నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నాం..

*** సుందరగిరి,కొండాపూర్ గ్రామాల్లో పంట పొలాలను పరిశీలించిన విద్యుత్ శాఖ ఎస్ఈ విజయేందర్ రెడ్డి..**



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల పరిధిలోని సుందరగిరి,కొండాపూర్ గ్రామాల్లో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో విద్యుత్ శాఖ ఎస్ఈ విజెందర్ రెడ్డి,డీఈ తిరుపతి,ఇందుర్తి ఏఈ అన్వేష్‌లు కలిసి స్థానిక పంట పొలాలను క్షేత్రస్థాయిలో సందర్శించి, విద్యుత్ సరఫరా తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు పొలాల వద్ద ఉన్న రైతులతో నేరుగా మాట్లాడారు.వ్యవసాయానికి అందుతున్న విద్యుత్ సరఫరాపై ఆరా తీస్తూ, రైతులకు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పొలాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను సైతం పరిశీలించి రైతులకు పలు సూచనలు సలహాలు చేశారు.అనంతరం అధికారులు మాట్లాడుతూ ప్రస్తుత మండలంలోని రైతులకు ఎలాంటి విద్యుత్ సమస్యలు లేవని,సరఫరా సజావుగా సాగుతోందని స్పష్టం చేశారు. రైతులకు విద్యుత్ పరంగా ఎలాంటి అంతరాయాలు లేదా సమస్యలు ఎదురైనా,వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారుల లేదా లైన్ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని,సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అధికారులు రైతులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది,స్థానిక రైతులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత




ప్రజాస్ఫూర్తి ,జన్నారం: జన్నారం మండలంలోని మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశానుసారం జన్నారం మండలంలోని లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందునాయక్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నందు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కొరకు ఎన్నో పథకాలను అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నాయకులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఏర్పట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్ దండి లక్ష్మి



హుస్నాబాద్ ,ప్రజాస్ఫూర్తి: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన ముక్కోటి దేవతల పండుగ 'బతుకమ్మ' ఉత్సవాల ఏర్పాట్లను స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ మరియు మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. పట్టణంలోని ప్రధాన బతుకమ్మ ఘాట్లు, చెరువులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో గుమిగూడే ప్రాంతాలను వారు శుక్రవారం సందర్శించి, జరుగుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా మున్సిపాలిటీ తరపున అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పండుగ రోజుల్లో పట్టణంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని, బతుకమ్మ ఆడే ప్రాంతాలన్నింటినీ పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.

ముదిమాణిక్యంలో వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభతోకళకళలాడుతున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా త్రిశక్తి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి కళ్యాణోత్సవం కనులపండువగా సాగింది. భక్తులు భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలో పాల్గొని తరించారు.స్వామివారి కళ్యాణాన్ని తిలకించడానికి ముదిమాణిక్యంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. మహిళలు పసుపు, కుంకుమలు, తలంబరాలతో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కళ్యాణ తలంబరాల ఆవిష్కరణ మరియు భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో త్రిశక్తి ఉత్సవ సమితి సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

హత్నూర, (ప్రజాస్ఫూర్తి):మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని హత్నూర మండలంలోని నస్తీపూర్, నవాబుపేట గ్రామాల్లో జగన్మాత శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అమ్మవారి మండపాలను భక్తులు పూలతో, విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, నైవేద్యాలు సమర్పిస్తూ అమ్మవారిని భక్తితో ఆరాధిస్తున్నారు.

ఉద్యమ కళాకారుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన మానుకోట జిల్లాకు చెందిన జేఏసీ కళాకారుల జాబితాను ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకు అందజేసినట్లు ఉద్యమ కళాకారుల జేఏసీ కన్వీనర్ కంబాలపల్లి సత్యనారాయణ తెలిపారు.జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ డోలి సత్యనారాయణ ఆధ్వర్యంలో 39 మంది కళాకారుల దరఖాస్తు ఫారాలను శుక్రవారం కోదండరాం కు అందజేశామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కళాకారుడికి ఉద్యోగం,250 గజాల స్థలం,ఉద్యమకారుల పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, మహబూబాబాద్ జిల్లా కళాకారులకు ముందు వరుసలో ఉద్యమ ఫలాలు అందేలా చూడాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జన్ను సారయ్య,బట్టు సురేందర్,నాగేల్లి మురళి తదితర కళాకారులు పాల్గొన్నారు.

పోతుగంటి వీరాచారికి ఘన సత్కారం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత పోతుగంటి వీరాచారికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని ఆల్ ఇండియా రేడియో కొత్తగూడెం స్టేషన్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ కళావేదిక ద్వారా కవితా కుసుమాలు అనే కార్యక్రమంలో తన కవితా గానాన్ని వినిపించే అవకాశం కలిగింది. త్వరలో ఈ కార్యక్రమం ప్రసారం కానుందని వీరాచారి తెలియజేశారు. అనంతరం పోతుగంటి వీరాచారిని ఆల్ ఇండియా రేడియో డైరెక్టర్ కొల్లిపాక శంకర్రావు, రామకృష్ణ, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

గిరిజన బిడ్డకు దక్కిన గౌరవం

*** బిఆర్ఎస్ అక్కన్నపేట మండల అధ్యక్షులుగా రాజు నాయక్**



అక్కన్నపేట ,ప్రజాస్ఫూర్తి: బీఆర్ఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల అధ్యక్షుడిగా పెద్ద తండాకు చెందిన గుగులోతు రాజు నాయక్ నియమితులయ్యారు. ఆయన నియామకంపై గిరిజన సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో రాజు నాయక్ చురుకుగా పాల్గొన్నారని,గత 20 ఏళ్లుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఆయనకు పార్టీ బాధ్యతలు అప్పగించిన మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌కు గిరిజన సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాజు నాయక్ నాయకత్వంలో మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎస్ఐ నాగరాజుకి ఘన సన్మానం

*** ప్రముఖ న్యాయవాది ధార సుధాకర్**




ప్రజా స్ఫూర్తి,కూసుమంచి: కూసుమంచి ఎస్ ఐ గా రెండున్నర సంవత్సరాలు విధులు నిర్వహించిన ఎస్ ఐ నాగరాజు కల్లూరు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా గురువారం పోలీస్ కార్యాలయంలో గట్టుసింగారం గ్రామానికి చెందిన లాయర్ దారసుధాకర్,మాజీ ఎంపీటీసీ కాంతారావు,దార పాపారావు, హరినాద్ బాబు,ఎస్ ఐ నాగరాజు కి శాలువాతో సన్మానించి,పుష్పగుచ్ఛం,జ్ఞాపిక అందజేశారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలతో మమేకమై, సిబ్బంది సంక్షేమానికి కృషి చేసిన ఎస్ ఐ నాగరాజు సేవలను అభినందించారు.

సర్పంచ్ లు ఉపాధి హామీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలి

*** బైంసాలో అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే**

కేజాస్ఫూర్తి, బైంసా: వానలుపాడ్ గ్రామంలో గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే,సర్పంచ్ లు ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో మరింత అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ సూచించారు. బైంసా లోని సురులోక్ గార్డెన్స్ లో నియోజకవర్గంలోని సర్పంచ్ లు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తున నేపథ్యంలో భూగర్భ జలాలు పెరిగేలా కృషి చేయాలఅన్నారు. అనంతరం నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తానూర్, ముధోల్ కు చెందిన 134 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ అందజేశారు. దసరా పండుగ నేపథ్యంలో అన్ని మండలాల్లో చెక్కులను అందించడం జరుగుతుందన్నారు.కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు.అదే విధంగాఎస్సీ కార్పొరేషన్ ద్వారా ముధోల్ మండల కేంద్రంలో 35 మంది మహిళలకు కుట్టుమిషన్లను ఎమ్మెల్యే పటేల్ అందజేశారు. శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొందాలని సూచించారు.ముధోల్ మండల కేంద్రానికి చెందిన గాయక్ వాడ్ జల్బ ఇందిరమ్మ ఇంటిని



ఎమ్మెల్యే ప్రారంభించారు. అర్హులందరికీ దసలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానన్నారు.బైంసా మండలంలోని వానల్ పాడ్ గ్రామంలో ఆనందరావు పటేల్ కు చెందిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే పటేల్ పాల్గొన్నారు... అన్ని కార్యక్రమాల్లో సర్పంచ్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

*** జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సాంస్కృతిక వారసత్వానికి, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా శుక్రవారం ప్రభుత్వం ఆదేశాల మేరకు, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో కలెక్టరేట్ మహిళా అధికారులు, సిబ్బంది



ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు.బతుకమ్మ నిమజ్జనం సమయంలో చెరువులు, కుంటలు మరియు వాగుల వద్ద మహిళలు తగిన జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జడ్పీ సీఈవో శిరీష, డిఆర్డిఓ సన్యాసయ్య, పరిశ్రమల శాఖ జీఎం భారతి, డిఐఈఓ సులోచన రాణి, డీఎస్సీడీఓ లత, డిఎంహెచ్ఓ వెంకటరమణ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు రవితేజ, అనూష, డిసిహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, డిడబ్ల్యూవో నరసింహారావులతో పాటు మహిళా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

కూసుమంచి ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన కే. సతీష్

కూసుమంచి, ప్రజా స్ఫూర్తి: కూసుమంచి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా కే సతీష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీలలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఐటి కోర్ టీం నుంచి నూతన ఎస్సై బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు విధులు నిర్వర్తించిన ఎస్సై నాగరాజు ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధి కల్లూరు స్టేషన్ కు బదిలీ కాగా ఆయనకు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ఎస్ఐ



నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సర్వసాధారణ ప్రక్రియ అన్నారు.ఎక్కడైతే విధులు నిర్వర్తిస్తామో అక్కడి సమాజ మన్ననలు పొందడం లోనే ఉద్యోగి బాధ్యత యుతమైన సేవలకు అర్థం ఉంటుందన్నారు. ఇంతకాలం సహకరించిన కూసుమంచి మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై సతీష్ మాట్లాడుతూ మండల ప్రజలకు బాధ్యతాయుతమైన సేవలు అందించడమే కర్తవ్యం గా పని చేస్తానని భరోసా ఇచ్చారు. అవినీతి అక్రమాలపై ఉన్నతాధికారుల సూచన మేరకు ఉక్కు పాదం మోపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా జాడి జ్ఞానేశ్వర్ ఎంపిక

*** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయం**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజాస్ఫూర్తి: శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశంలో తనపై నమ్మకంతో రాష్ట్రవైస్ ప్రెసిడెంట్‌గా ఎంపికయ్యేందుకు కృషి చేసిన రెబ్బెన మండల అధ్యక్షుడు జి. రవీందర్, ప్రధాన కార్యదర్శి బట్టుల సదానందంలకు నూతనంగా ఎన్నికైన రాష్ట్రవైస్ ప్రెసిడెంట్ జాడి జ్ఞానేశ్వర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ అభివృద్ధితో పాటు ఉపాధ్యాయుల నిరంతర సమస్యల పరిష్కారానికి ఆహర్నిశలు శ్రమిస్తానని స్పష్టం చేశారు. ఈ ఎన్నికలో తనకు



పూర్తిస్థాయిలో సహకరించిన జిల్లా అధ్యక్షుడు ఆడె ప్రకాష్, ప్రధాన కార్యదర్శి అనిల్, జిల్లా గౌరవ అధ్యక్షుడు యు.ఎన్. చారి, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఏటుకూరి శ్రీనివాసరావు, నూతన రాష్ట్ర అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శులు సుంకరి బిక్షం గౌడ్, బట్టాపురం మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డిలతో పాటు ఈ సమావేశంలో పాల్గొన్న రెబ్బెన మండల అసోసియేట్ ప్రెసిడెంట్ చెల్లూరి రాజన్నలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

రెండు గ్రామాల్లో 17న భూ భారతి రీసర్వే అవగాహన సదస్సులు

*** విజయవంతం చేయాలన్న తహసిల్దార్ కనకయ్య..**

చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూముల రీసర్వే కార్యక్రమంలో భాగంగా మండలంలోనిముదిమాణిక్యం,రామంచ గ్రామాలను ఎంపిక చేసినట్లు తహసిల్దార్ కనకయ్య తెలిపారు.ఈ నేపథ్యంలో ఈనెల 17న శనివారం ఉదయం 10గంటలకు,మధ్యాహ్నం 12:30గంటలకు ఆయా గ్రామాల



రైతు వేదిక,గ్రామ పంచాయతీ కార్యాలయాల నందు భూ భారతి భూముల రీసర్వేపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించనున్నారు.గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరగనున్న ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కిషన్ రావు,స్థానిక తహశీల్దార్,డీఐ,మండల సర్వేయర్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వారు రైతులకు భూ భారతి రీసర్వే యొక్క ముఖ్య ఉద్దేశాలను,దాని వల్ల చేకూరే ప్రయోజనాలను క్షుణ్ణంగా వివరించనున్నారు.కావున ముదిమాణిక్యం,రామంచ గ్రామాలకు చెందిన రైతులందరూ ఈ అవగాహన సదస్సుకు సకాలంలో హాజరై, భూముల రీసర్వేపై మీకున్న సందేహాలను అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని అధికారులు కోరారు.

కూకట్‌పల్లిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

*** వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ సంబరాలు**



కూకట్పల్లి,ప్రజాస్ఫూర్తి:తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు కూకట్‌పల్లిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నివాసంలో ఆయన కుమార్తె కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు చేరి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో పండుగ సందడిని నింపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. పూల పండుగగా పేరుగాంచిన బతుకమ్మ వేడుకలు మహిళల్లో ఐక్యతను, ఆత్మీయతను పెంపొందిస్తూ పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.

మాజీ ఎంపీటీసీ మృతితో పార్టీకి తీరని లోటు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:ఇంటికన్నె గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకురాలు రాజులపాటి లచ్చమ్మ మృతి చెందారు.మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబం దశాబ్దాలుగా కాంగ్రెస్ కుటుంబమని,ఆమె మృతితో పార్టీ కీలక నాయకురాలిని కోల్పోయిందని ఆయన అన్నారు.కుటుంబానికి మండల,జిల్లా నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అల్లం నాగేశ్వర్ రావు,రాజులపాటి మల్లయ్య,బోళ్ల రమేష్,యాకయ్య, నిజాముద్దీన్,శీను, లక్ష్మీనారాయణ, సర్పంచ్ శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

అక్టోబర్ 26న కార్మిక మహాధర్నాను జయప్రదం చేయండి

: సుంచు విజేందర్



జనగామ,ప్రజాస్ఫూర్తి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అక్టోబర్ 26న హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం సీఐటీ యూ జిల్లా కార్యాలయంలో మహా ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు,అంగన్ వాడీ,ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులతో పాటు వివిధ రంగాల కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బూడిద ప్రశాంత్, జిల్లా కమిటీ సభ్యులు కచ్చిగళ్ల వెంకటేష్,గంగరబోయిన మల్లేష్,రాజ్, నాయకులు బండారు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో హోటళ్లపై మున్సిపల్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

నర్సాపూర్, (ప్రజాస్ఫూర్తి):నర్సాపూర్ పట్టణంలో ఇటీవల చోటుచేసుకున్న ఫుడ్ పాయిజన్ ఘటన నేపథ్యంలో మున్సిపల్ అధికారులు అప్రమత్తమయ్యారు.నర్సాపూర్ పురపాలక సంఘం పరిధిలోని వివిధ హోటళ్లు, రెస్టారెంట్లను మున్సిపల్ కమిషనర్ చెరుకు సాయికుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆహార పదార్థాల నాణ్యత ప్రమాణాలు, వంటగదుల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, హోటళ్ల పరిసరాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు.

చిగురుమామిడిలో బతుకమ్మ పండుగ కోసం ముమ్మరంగా సాగుతున్న ఏర్పాట్లు

చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకుని, చిగురుమామిడి మండల కేంద్రంలో పండుగ ఏర్పాట్లను సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్, ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి రాజు యాదవ్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకునేలా స్థానిక గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేస్తున్నారు.ఈ ఏర్పాట్లను సర్పంచ్ ఆకారం భవాని శివప్రసాద్,ఉపసర్పంచ్



కాశబోయిన విజయలక్ష్మి రాజు యాదవ్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు.పనుల్లో ఎక్కడా లోపాలు లేకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. బతుకమ్మలను సురక్షితంగా నిమజ్జనం చేసేందుకు వీలుగా ఊర చెరువు కట్టను పూర్తిగా పరిశుభ్రం చేసి, సుందరంగా తీర్చిదిద్దారు. ముఖ్యంగా గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది మాలకుంట కట్టకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా ఏర్పాట్లు చేశారు.స్థానిక గ్రంథాలయం నుండి మహిళా సమైక్య భవనం వరకు రహదారి పొడవునా కట్ట వెంబడి రంగురంగుల విద్యుత్ దీపాలను (లైటింగ్) ఏర్పాటు చేశారు.ఈ అద్భుతమైన లైటింగ్ ఏర్పాట్లపై గ్రామస్తులు, ముఖ్యంగా మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆడపడుచులు బతుకమ్మలు ఆడేటప్పుడు, నిమజ్జనానికి వెళ్లేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా గ్రామ పంచాయతీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. గ్రామంలోని ప్రధాన కూడళ్లు, అవసరమైన చోట్ల మొరం పోసి రోడ్డును చదును చేశారు. గుంతలను పూడ్చివేసి నడక సాఫీగా సాగేలా చర్యలు తీసుకున్నారు. మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొనడంతో ఊరంతా కోలాహలం కనిపిస్తోంది.

207 దరఖాస్తులు.. లక్కీ లాటరీలో బార్ కేటాయింపు



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,ప్రజా స్ఫూర్తి:ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో నూతన బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపును లక్కీ లాటరీ పద్ధతిలో చేపట్టారు. మొత్తం 207 దరఖాస్తులు రాగా, లాటరీ ద్వారా మల్లు రమేష్ గౌడ్ ఎంపికయ్యారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన లాటరీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె.హరిత, ఆదిలాబాద్ ఆబ్కారీ శాఖ డిప్యూటీ కమిషనర్ జనార్దన్‌రెడ్డి హాజరయ్యారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీకి నూతన బార్ మంజూరు కావడంతో ఈ నెల 12వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం 207 దరఖాస్తులు అందగా, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లక్కీ లాటరీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. లాటరీలో 102 నంబర్ దరఖాస్తుదారుడైన మల్లు రమేష్ గౌడ్ ఎంపికైనట్లు వెల్లడించారు.

నిబంధనలు పాటించాలి

బార్ నిర్వహణలో ప్రభుత్వ నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆబ్కారీ, మద్య నిషేధ శాఖ అధికారి లక్ష్మీనాయక్, సంబంధిత అధికారులు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్ మెట్ నూతన ఇన్ స్పెక్టర్ సిహెచ్ రాజు కు సన్మానం



అబ్దుల్లాపూర్ మెట్ ,ప్రజాస్ఫూర్తి:అబ్దుల్లాపూర్ పూర్ మెట్ పోలీస్ స్టేషన్ నూతన ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ రాజును అబ్దుల్లాపూర్ మెట్ ఉపసర్పంచ్ అంతటి సుష్మఅశోక్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మచ్చగోని మహేందర్ ముదిరాజ్, మొగుళ్ళ జీవన్ కుమార్ రెడ్డి, గడ్డమీది దశరథ గౌడ్, తోర్పునూరి శివకుమార్ గౌడ్, బోడుసు రాఘవేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు.

ఈ నెల 22నుండి పత్తి కొనుగోళ్లు

*** రైతులు 'కపాస్ కిసాన్ యాప్' ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలి**

*** జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :202627పత్తిసీజన్‌కు సంబంధించి తెలంగాణ రాష్ట్రంలో కనీస మద్దతు ధర (MSP)కు పత్తి కొనుగోళ్లు అక్టోబర్ 22, నుంచి ప్రారంభం కానున్నట్లు భారతీయ పత్తి కార్పొరేషన్ వెల్లడించిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పత్తి విక్రయించేందుకు రైతులు ముందస్తుగా 'కపాస్ కిసాన్ యాప్' ద్వారా స్లాట్‌లను బుక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అక్టోబర్ 22న పత్తి విక్రయించేందుకు సంబంధించిన స్లాట్‌లను అక్టోబర్ 17, 2026 నుంచి రోలింగ్ ప్రాతిపదికన బుక్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు తమ పత్తిని విక్రయించేందుకు ముందస్తుగా స్లాట్ బుకింగ్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

మౌలిక వసతులకు నిధులు,పెండింగ్ పనులు త్వరలో పూర్తి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :పట్టణంలోని 16వ వార్డు రాహుల్ నగర్ లో సీసీ రోడ్డు పనులకు శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,16వ వార్డు ప్రజల సమస్యలు తన దృష్టికి వచ్చాయని, బతుకమ్మ ఘాట్, స్మశాన వాటికతో పాటు పెండింగ్ రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు మంజూరు చేసి త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. పురపాలక అధ్యక్షురాలు గుగులోతు జ్యోతి రమేష్ నాయక్ మాట్లాడుతూ, వార్డులో మౌలిక వసతుల కల్పనకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, రోడ్లు,డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేస్తామని అన్నారు.కౌన్సిలర్ బానోత్ సీతారాం నాయక్ మాట్లాడుతూ, మున్నేరు వాగు వద్ద బతుకమ్మ ఘాట్, స్మశాన వాటిక లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వాటి నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సూర్నపు సోమయ్య, డీఈ ఉపేందర్, కౌన్సిలర్లు బాబు, రాజు,చరణ్,శివ, నాయకులు వెంకటి, గఫూర్,రాజు, భాగ్యమ్మ, ప్రకాష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

లక్కీ డ్రా విధానంలో ఎంపికైన బార్ లైసెన్స్ విజేత

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో నూతన బార్ అండ్ రెస్టారెంట్ కేటాయింపునకు నిర్వహించిన లక్కీ డ్రా ప్రక్రియ పూర్తయిందని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. అనిల్ కుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆయన పర్యవేక్షణలో డ్రా నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 41 బార్ల ఏర్పాటుకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయగా, కేసముద్రంలో ఒక బార్ కు అవకాశం కల్పించారు.సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 12 వరకు మొత్తం 331 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో నిర్వహించిన లక్కీ డ్రాలో,టోకెన్ నంబర్ 305 కలిగిన కొలగాని ప్రమీల రాములుకు బార్ అండ్ రెస్టారెంట్ దక్కింది

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చెట్లను నాటి సంరక్షించాలి

*** డి ఎం హెచ్ ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్**



ప్రజాస్ఫూర్తి ,జన్నారం:మంచిర్యాల జిల్లా (డీఎంహెచ్వో) వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, శుక్రవారం రోజున జన్నారం ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా సందర్శించారు. జన్నారం వైద్యాధికారి డాక్టర్ ఉమశ్రీ, వైద్య సిబ్బందికి స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రోజు ఒక రూములో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టాలని, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చెట్లను నాటాలని, చెట్లను సంరక్షిస్తూ పరిశుభ్రత పాటించాలని ఆదేశించినారు. సమయపాలన పాటిస్తూ వైద్యులు, వైద్య సిబ్బంది,విద్య ఐసిడిఎస్ పంచాయతీరాజ్ వెలుగు మహిళా సంఘాల సమన్వయంతో పని చేస్తూ 100% టార్గెట్లను లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. జ్వర పీడిత ప్రభావిత ప్రాంతాలలో డెంగ్యూ మలేరియా దోమ కాటు వలన వచ్చే వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, గ్రామపంచాయితీ సర్పంచులు,సెక్రెటరీల, సహకారంతో చర్యలు చేపడుతూ ఆ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా వ్యాధిగ్రస్తులను, మొబైల్ ఎక్సే ద్వారా ముందస్తుగా గుర్తించి వారికి అవసరమైన మందులు పౌష్టికాహార కిట్టులను నిశ్చయిపోటులోనమోదు చేయాలని, పారితోషకము వచ్చేటట్టు పోర్టల్ లో నమోదు చేయాలని ఆదేశించినారు.గర్భవతుల నమోదు టీకాలు ఇప్పించాలని, వైద్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించినప్పుడు ప్రజలకు వ్యాధుల పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మందుల నిలువలను వైద్య సిబ్బంది ద్వారా అందిస్తున్న సేవల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ ద్వారా మారుమూల ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని ఆదేశించినారు. ముఖ్యంగా గిరిజన గ్రామాలలో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఫైలేరియా మలేరియా దోమ కాటు వలన వచ్చే వ్యాధులు డెంగ్యూ లాంటివి ప్రబలకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉమాశ్రీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వర్షా భావ పరిస్థితుల్లో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం

*** జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.**



జనగామ, ప్రజాస్ఫూర్తి: ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. శుక్రవారం స్టేషన్ ఘన్‌పూర్ మండలం శివునిపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లా డారు. అక్టోబర్ 16 నాటికి జిల్లాలో సా ధారణంగా 800 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఇప్పటివరకు 520 మిల్లీమీటర్లు మాత్రమే నమో దైందని తెలిపారు. రైతులు శనగ, కంది,పెసర వంటి పప్పుధాన్యాలు, నూనెగిం జల పంటల సాగును చేపట్టి పంట న ష్టాలను తగ్గించుకోవాలని సూచించారు. బత్తాయి, జామ, సీతాఫలం వంటి ఉద్యాన పంటల సాగుతో పాటు కూర గాయలు, ఆకుకూరల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఏఓ అంబికా సోనీ, ఏడీఏ అపర్ణ, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మురళీధర్‌రావు, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

శ్రీ మహాలక్ష్మి అవతారంలో అమ్మవారు..

*** ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాధవి కృష్ణ దంపతులు...**



అం దో లు , ప్ర జా స్ఫూ ర్తి : దే వి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలు అందోలు మండలంలోని కన్ సాన్ పల్లి గ్రామంలో ప్రసిద్ధ శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద అత్యంత వైభవంగా కొన సా గుతు న్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన శుక్రవారం అమ్మవారు భక్తులకు సిరిసంపదలను ప్రసాదించే శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరబోయిన కృష్ణమాధవి దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామ పురోహితులు అర్చకులు ఆనంద్ శర్మ మంత్రోచ్ఛరణల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారికి విశేష అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. పట్టువస్త్రాలు, విశేష సువర్ణాభరణాలు మరియు రంగురంగుల పుష్పాలతో అమ్మవారిని శ్రీ మహాలక్ష్మిగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి మండపం వద్ద సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తుల పూజలు, అమ్మవారి నామస్మరణలతో మార్మోగింది.

నేరాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు..

*** ఎస్పీ నితికా పంత్**



కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్ఫూర్తి: పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం అందించాలని ఎస్పీ నితికా పంత్ పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సూ చించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తులో జాప్యం చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. న్యాయాధికారులతో సమన్వయం చేసుకుంటూ కేసులను సత్వరం పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. కేసుల నమోదు, దర్యాప్తు, నేరస్తుల వివరాల నిర్వహణ, సమాచార సమన్వయం కోసం సీసీటీఎన్ఎస్ వ్యవస్థను సమర్థంగా వినియోగించాలని ఆదేశించారు.

*** అసాంఘిక కార్యకలాపాలపై నిఘా...**

గంజాయి, మట్కా, జూదం, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిందితులను గుర్తించి, చోరీకి గురైన సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరగా అందించాలన్నారు. మహిళలు, చిన్నారులపై నేరాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, తీవ్రమైన నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టిసారించాలని ఆదేశించారు.

*** సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రోత్సాహం**

ప్రజలు, వ్యాపారులు తమ నివాస ప్రాంతాలు, దుకాణాలు, వ్యాపార సముదాయాల్లోసీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. సీసీ కెమెరాల వల్ల నేరాల నియంత్రణతోపాటు నిందితులను గుర్తించడం సులభమవుతుందని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

*** పండుగల వేళ అప్రమత్తంగా ఉండాలి**

దసరా, బతుకమ్మ పండుగల నేపథ్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. దుర్గామాత ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్ 112కు వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నాకాబందీ, కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

*** రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు**

పోలీస్ స్టేషన్ల పరిధిలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని ఎస్పీ తెలిపారు. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారు, ర్యాష్ డ్రైవింగ్‌కు పాల్పడేవారిపై నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి, పట్టుబడిన వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. పండుగల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో డీఎస్పీ అశోక్, కాగజ్‌నగర్ డీఎస్పీ వాహీదుద్దీన్, ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యానగర్ బతుకమ్మ ఘాట్ వద్ద ముమ్మరంగా పారిశుధ్య పనులు



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం:చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ గ్రామపంచాయతీ లో గల చింతలచెరువు వద్దగల బతుకమ్మ ఘాట్ వద్ద పారిశుధ్య పనులను చేయిస్తూ బ్లీచింగ్ చల్లిస్తున్న పనులను పర్యవేక్షిస్తున్న విద్యానగర్ ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళి. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ ఘాట్ వద్ద మహిళలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ఉద్దేశంతో చెరువు దగ్గర విద్యుత్ లైట్లు , మహిళలకు భక్తులకు మంచినీటి సౌకర్యం తోపాటు మైక్ పాయింట్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు మహిళలకు సూచనలు అందిస్తామని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .

మృతుని కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత



ప్రజాస్ఫూర్తి ,జన్మారం:శనిగరపు మహేష్ అనే వ్యక్తి ఈ మధ్యన అనారోగ్యంతో మృతి చెందారు.మహేష్‌పిఏసిఎస్ పొనకల్ సంఘంలో క్రాప్ లోన్ తీసుకున్నారు.ఈ సందర్భంగా క్రాప్ లోన్ తీసుకునే క్రమంలో ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించినారు. కావున మృతునికి ఏడీసీసీ బ్యాంకు ద్వారా (200000/) రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ క్లైమ్ అయింది.ఈ రెండు లక్షల రూపాయల చెక్కును మృతుడు శనిగరపు మహేష్ భార్య శనిగరపు నిరోష కి, పిఏసిఎస్ అధ్యక్షులు అల్లం రవి, ఏ డి సి సి బ్యాంక్ మేనేజర్ స్వామి, శుక్రవారం రోజున అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది అనీల్, సెక్రెటరీ రాజన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి సింగరేణిలో లాన్ టెన్నిస్, బాస్కెట్‌బాల్ టోర్నీల ముగింపు



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): సింగరేణి భూపాలపల్లి ఏరియాలో రెండు రోజులపాటు నిర్వహించిన కంపెనీ స్థాయి లాన్ టెన్నిస్, బాస్కెట్‌బాల్ టోర్నమెంట్లు శుక్రవారం ముగిశాయి. ముగింపు వేడుకలకు ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు అభినందనలు తెలిపారు.లాన్ టెన్నిస్ పురుషుల సింగిల్స్‌లో ఆర్జీ2 ఏరియాకు చెందిన సంజీవ్ ప్రథమ, మందమర్రి-బెల్లంపల్లి ఏరియాకు చెందిన రాయ నర్సు ద్వితీయ స్థానాలు సాధించారు. పురుషుల డబుల్స్‌లో ఆర్జీ1, 2 ఏరియాకు చెందిన శశిధర్ రెడ్డి, ఏ. వెంకటేశ్వర్లు జోడీ విజేతగా నిలవగా, సంజీవ్, డి. రవికుమార్ జోడీ రెండో స్థానం దక్కించుకుంది.వెటరన్ సింగిల్స్‌లో ఆర్జీ2కు చెందిన జె. శ్రీమన్నారాయణ ప్రథమ, ఆర్జీ3కు చెందిన ఎం. చంద్రశేఖర్ రెడ్డి ద్వితీయ స్థానాల్లో నిలిచారు. వెటరన్స్ డబుల్స్‌లో బాబర్ పాషా, రాంబాబు జోడీ విజయం సాధించగా, మందమర్రి-బెల్లంపల్లికి చెందిన ఎం. కిషన్, మురళీకృష్ణ జోడీ రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. బాస్కెట్‌బాల్‌లో భూపాలపల్లి ఏరియా జట్టు ప్రథమ, మందమర్రి ఏరియా జట్టు ద్వితీయ బహుమతులు సాధించాయి.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టుగా పనిచేసే నైపుణ్యం, స్నేహభావం, ఐక్యతను పెంపొందిస్తాయని జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగుల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని తెలిపారు.కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యామ్ సుందర్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయికృష్ణ, కార్మిక సంఘాల నాయకులు మోటపలుకుల రమేశ్, బి. మధుకర్ రెడ్డి, సీఎంఓఏఐ ప్రతినిధి అరుణ్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నాగేశ్వర్ రావు, రిఫరీలు తదితరులు పాల్గొన్నారు

MOVIE TIME



కల్కి2 షూటింగ్ షురూ



టాలీవుడ్‌లో మోస్ట్ బిజీయెస్ట్ హీరోగా కొనసాగుతోన్నారు ప్రభాస్. ఇన్నాళ్లు నాలుగైదేళ్లకు ఓ ఓ సినిమా చేస్తూ వచ్చిన ప్రభాస్ ప్రస్తుతం ఒకేసారి మూడు సినిమాలు అంగీకరించారు. ఫౌజీ, స్పిరిట్ షూటింగ్‌లతో బిజీగా రెబెల్ స్టార్ తాజాగా కల్కి 2 సెట్స్‌లో అడుగుపెట్టారు.

నాగ్ అశ్విన్ డైరెక్టర్...

కల్కి 2898 ఏడీకి సీక్వెల్‌గా కల్కి 2 తెరకెక్కుతోంది. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో అమితాబ్‌బచ్చన్, కమల్‌హాసన్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. కల్కి 2 షూటింగ్ గురువారం నుంచి మొదలైంది. శంషాబాద్‌లో వేసిన ఓ భారీ సెట్‌లో ప్రభాస్‌పై డైరెక్టర్ నాగ్ అశ్విన్ కీలక సన్నివేశాలను చిత్రీకరించబోతున్నారు. అక్టోబర్ 19వ వరకు హైదరాబాద్‌లో షూట్ చేసి... దసరా తర్వాత ముంబైలో మరో షెడ్యూల్ మొదలుపెట్టబోతున్నట్లు సమాచారం.



జయలలితగా త్రిష

చెన్నై క్వీన్ త్రిష రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్నట్లు చాలా కాలంగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇటీవలే త్రిష పొలిటికల్ ఎంట్రీని ఉద్దేశిస్తూ తమిళనాట వెలిసిన పోస్టర్లు చర్చనీయాంశంగా మారాయి. ఈ రూమర్ల నడుమ చెన్నై క్వీన్ త్రిష ఓ పొలిటికల్ బ్యాక్‌డ్రాప్ సినిమాను అంగీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. తమిళనాడు మాజీ సీఎం జయలలిత పాత్రలో నటించనున్నట్లు టాక్ నడుస్తోంది.

ప్రజానాయకుడు...

ప్రజానాయకుడిగా అభిమానుల చేత నీరాజనాలు అందుకున్న తమిళ లెజెండరీ యాక్టర్, మాజీ సీఎం ఎంజీఆర్ జీవితం ఆధారంగా దర్శకనిర్మాత ఎంజే బషీర్ ఓ పాన్ ఇండియన్ మూవీని తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ వారంలోనే ఈ సినిమా ఓపెనింగ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. ఎంజీఆర్ సినీ రాజకీయ జీవితంతో పాటు జయలలితతో అతడికి ఉన్న అనుబంధం గురించి ప్రజలకు తెలియని కోణాలతో ఈ పొలిటికల్ డ్రామా మూవీ రూపొందుతోన్నట్లు తెలిసింది.ఈ సినిమాలో ఎంజీఆర్ పాత్రలో పాన్ ఇండియన్ ఇమేజ్ ఉన్న హీరో నటించబోతున్నట్లు బషీర్ పేర్కొన్నారు. జయలలిత పాత్ర కోసం త్రిషతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు. చదువు, వ్యక్తిగత జీవితంతో పలు విషయాల్లో జయలలిత, త్రిష జీవితాల మధ్య దగ్గరి పోలికలు ఉన్నాయని నిర్మాత చెప్పారు

పల్లెటూరి అమ్మాయిగా ఫరియా




హిట్టు కోసం జాతిరత్నాలు బ్యూటీ ఫరియా అబ్దుల్లా తన రూటు మార్చింది. కెరీర్‌లో ఫస్ట్ టైమ్ పల్లెటూరి అమ్మాయిగా ఊర మాస్ పాత్రలో కనిపించబోతుంది. ఈ సినిమా షూటింగ్ కూడా పూర్తయ్యింది. తిరువీర్ హీరోగా తెలుగులో భగవంతుడు పేరుతో పీరియాడికల్ పొలిటికల్ యాక్షన్ మూవీ తెరకెక్కుతోంది. ఈ సినిమాతో జీజీ విహారి డైరెక్టర్‌గా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు.

ఊర మాస్ రోల్...

ఇందులో తిరువీర్‌కు సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా కనిపించబోతుంది. వీరిద్దరి కాంబినేషన్‌లో తెలుగులో రాబోతున్న ఫస్ట్ మూవీ ఇది. ఇప్పటివరకు తెలుగులో చేసిన అన్ని సినిమాల్లో మోడ్రన్ అమ్మాయిగా కనిపించిన ఈ హైదరాబాదీ బ్యూటీ భగవంతుడు సినిమాలో పక్కా పల్లెటూరి అమ్మాయిగా ఊరమాస్ పాత్రలో కనిపించబోతుంది. కంప్లీట్ డీ గ్లామర్ లుక్‌తో ఆమె క్యారెక్టర్ ఛాలెంజింగ్‌గా సాగుతోందని మేకర్స్ చెబుతోన్నారు.

ఆత్మ గౌరవం వర్సెస్ ఆధిపత్యం...

ఆత్మగౌరవానికి, ఆధిపత్యధోరణికి మధ్య జరిగిన యుద్ధంలో ఓ యువ జంటకు ఎలాంటి అడ్డంకులు, అవరోధాలు ఎదురయ్యాయనే కాన్సెప్ట్‌తో దర్శకుడు విహారి ఈ సినిమాను తెరకెక్కిస్తోన్నారు. ఈ సినిమా షూటింగ్ పూర్తయ్యింది. త్వరలో రిలీజ్ డేట్‌ను రివీల్ చేయబోతున్నారు.



విలన్‌గా జాన్వీకపూర్

రామ్‌చరణ్ పెద్ది తర్వాత సినిమాలకు స్మాల్ గ్యాప్ ఇచ్చింది శ్రీదేవి తనయ జాన్వీకపూర్. పెద్దిలో చేసిన అచ్చియమ్మ పాత్రపై దారుణంగా విమర్శలు రావడంతో కథల ఎంపికలో తన పంథా మార్చేసింది. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లోనూ గ్లామర్ పాత్రలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నీ సుందరి నాలుగైదు నెలల తర్వాత మళ్లీ కెమెరా ముందుకొచ్చింది. ఓ బాలీవుడ్ మూవీ షూటింగ్‌ను సైలెంట్‌గా మొదలుపెట్టింది జాన్వీకపూర్.

రొమాంటిక్ థ్రిల్లర్...

జాన్వీకపూర్, శ్రీలీల హీరోయిన్లుగా హిందీలో ఓ రొమాంటిక్ థ్రిల్లర్ మూవీ తెరకెక్కుతోంది. ఉమేష్ బిస్త్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ శుక్రవారం నుంచి నైనిటాల్‌లో మొదలైంది. మొదటి షెడ్యూల్‌లో జాన్వీకపూర్, శ్రీలీలలపై డైరెక్టర్ కీలక సన్నివేశాలను చిత్రీకరించబోతున్నట్లు సమాచారం.

నెగెటివ్ పాత్రలో...

ఒకే అబ్బాయితో ప్రేమలో పడిన ఇద్దరమ్మాయిలతో కథతో ఊహించని ట్విస్ట్‌లు, టర్న్‌లతో సర్‌ప్రైజింగ్‌గా ఈ బాలీవుడ్ మూవీ ఉంటుందని మేకర్స్ చెబుతోన్నారు. ఇందులో జాన్వీకపూర్ పాత్ర నెగెటివ్ షేడ్స్‌తో సాగుతుందని అంటున్నారు. నటిగా తనను తాను కొత్తగా ఆవిష్కరించుకునే అవకాశం కోవడంతోనే విలన్‌గా నటించడానికి ఈ బాలీవుడ్ బ్యూటీ అంగీకరించినట్లు టాక్.

ఈ వారం ఓటీటీలో రిలీజైన సినిమాలు, వెబ్‌సిరీస్‌లు ఇవే

అమెజాన్ ప్రైమ్ వీడియో:	కుకూన్స్ (తెలుగు) ది ట్రైలర్స్ (తెలుగు రియాలిటీ షో) లెనిన్ పాండియన్ (తమిళ్) హుకుమ్ (ఇంగ్లీష్) ది సన్ నెవర్ సెట్స్ (ఇంగ్లీష్)
నెట్‌ఫ్లిక్స్:	ఎన్నవిలై (తమిళం) టైసన్ (ఇంగ్లీష్) హౌ టూ ట్రైన్ యువర్ డ్రాగన్ (ఇంగ్లీష్)
ఆహా ఓటీటీ:	ఎన్నై ఏదో సీదై (తమిళ్) వాసు దేవ సుతం (తెలుగు) సుగ్రీవ (తెలుగు) దహన్ వెబ్‌సిరీస్ (తెలుగు)
జియో హాట్ స్టార్:	కప్పిస్ట్వాడ్ (మలయాళం) విజన్ క్వీస్ట్ (ఇంగ్లీష్) డిస్క్లోజర్ డే (ఇంగ్లీష్)
జీ5 ఓటీటీ:	ఆశ (మలయాళం) జీత్ కీ జిద్ (హిందీ)
సన్ నెక్స్ట్ ఓటీటీ:	కాగితం పడవలు (తెలుగు) ఒరు అన్వేషింతే తుడక్కుమ్ (మలయాళం)
ఈటీవీ విన్:	నల్లజర్ల రోడ్ (తెలుగు)

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.